వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శుక్రవారం 12, ఆగస్టు 2022 16 పేజీలు

# నేడు రక్షాబంధన్

## ప్రేమ, అప్యాయతల బంధం రాఖీపౌర్ణమి



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

సోదరుడు, సోదరి మధ్య అనుబంధం, ఆప్యాయతలకు ప్రతీక రాఖీపౌర్ణమి. ఆడపిల్లలు ఉన్న ప్రతి ఇంటా ఆ రోజు పండుగ వాతావరణం కనిపిస్తుంది. ప్రేమ, అనుబంధం, సోదర, సోదరీ భావానికి నిదర్శనం రాఖీ పండుగ. ప్రస్తుతం ఈ పండుగను ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు జరుపుకుంటున్నారు. ఈ రాఖీపౌర్ణమి

2లో...

# త్రివర్ణ పతాకం రెపరెపలు



ఉమ్మడి జిల్లా త్రివర్ణమయ్యింది. మువ్వన్నెల పతాకాల రెపరెపలతో మురిసిపోయింది. భారత్ మాతాకీ జై అంటూ వేలాది గొంతుకల నినాదాలతో మార్మోగింది. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో అధికార యంత్రాంగం నిర్వహించిన ఫ్రీడమ్ రన్ విజయవంతమయ్యింది. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దేశ సమైక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు.

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫ్రీడం రన్ విజయవంతం
- వేలాదిగా తరలివచ్చిన యువకులు, విద్యార్థులు, అధికారులు
- దేశ సమగ్రతకు కంకణబద్దులు కావాలని పిలుపు



2 లో..



2వ పేజీలో...

# స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి

## - ఫ్రీడం 2కె రన్‌లో మంత్రి సత్యవతి రాథోడ్

ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:

స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన గురుతరమైన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం మైదానంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్రీడం 2కె రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అయినా కొన్ని ప్రాంతాలలో వివక్షత, వెనుకబాటుతనం ఉందన్నారు. దానిని రూపుమాపాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకొన్న స్వరాష్ట్రంలో సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంతో 75 సంవత్సరాలలో సాధించిన విజయాలను 8 ఏళ్లలో

# కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర



16వ పేజీలో...

- రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడదు
- రూ.2 లక్షల రుణమాఫీ ఏమైనట్టు ?
- కాంగ్రెస్‌తోనే ప్రజల కష్టాలు తీరుతాయి
- క్విట్ ఇండియా స్ఫూర్తితో మహా పాదయాత్ర : సీతక్క

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, ఆగస్టు 12, ప్రభాతవార్త :

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర యంలో డిఎల్ఆర్ ఫంక్షన్ హాలులో తెలంగాణ ఉమెన్స్ సెఫ్టీ వింగ్, స్కూల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సైబర్ కాంగ్రేస్ కార్యక్రమంలో విద్యార్దులకు అవగాహన కార య్రక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హా జరై విద్యార్తులతో జ్యోతి ప్రజ్వలన చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోలీసు శాఖ ఆధ వ్ర్యంలో సైబర్ క్రైమ్ పట్ల మూడవ విడత కార్యక్రమంలో జిల్లాలో 53 పాఠశాలలను ఎంచుకొని అందులో ప్రతి పాఠశాలకు ఇద్దరు విద్యార్థులు, ఒకరు మెంటర్‌గా 106 మంది



2 లో..

# సామాజిక ఆస్పత్రిని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



16వ పేజీలో...

# నేడు రక్షాబంధన్

(మొదటి పేజీ తరువాయి..)

రోజున సోదరీమణులు... ఉదయాన్నే లేచి స్నానం చేసి... కొత్తబట్టలు వేసుకుంటారు. పూజ ప్లేట్‌లో.. కొవ్వొత్తులతో డెకరేషన్ చేస్తారు. అందులో రాఖీ, స్వీట్ ఉంచుతారు. ముందుగా అన్న నుదుటిపై బొట్టు పెడతారు. రాఖీ కడుతూ... అన్న ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతారు. ఆ తర్వాత స్వీట్ తినిపిస్తారు. సోదరులు డబ్బు, గిఫ్టులను.. సోదరీమణులకు ఇస్తారు. రక్షాబంధన్ రోజు భద్రకాలానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని వేద పండితులు వివరిస్తున్నారు. భద్రకాలంలో రాఖీ కట్టించుకోవడం అశుభం అని స్పష్టం చేస్తున్నారు. రాఖీ కట్టేందుకు శుభముహూర్తం ఉండాలని అందరూ భావిస్తారు. అయితే ఈ శుభ ముహూర్తం ఆగస్టు 11న రాత్రి 8.52 నుంచి 9.12 వరకు ఉంది. అంటే ఈ సమయం మధ్యలో సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టవచ్చు. అయితే రాత్రి సమయాన్ని చాలా మంది పట్టించుకోరు. అటు ఆగస్టు 12న కూడా పూర్ణిమ తిథి ఉండటంతో ఆరోజు ఎప్పుడైనా రాఖీ కట్టవచ్చని జ్యోతిష్య నిపుణులు వెల్లడిస్తున్నారు. కాబట్టి రాఖీ పండుగను ఆగస్టు 12న జరుపుకుంటే ఎలాంటి అభ్యంతరాలు ఉండవని స్పష్టం చేస్తున్నారు. రాఖీపండుగ, శ్రావణమాసంలోని శుక్లపక్ష పౌర్ణమి తిథిని శ్రావణపౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, రాఖీపౌర్ణమి అని పిలుస్తారు. అన్న, చెల్లెళ్లు... అక్క తమ్ముళ్లు... ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ. తోడబుట్టిన వారు జీవితాంతం తమకు అండగా ఉండాలని, ప్రతిక్షణం రక్షణ కల్పించాలని కోరుతూ ఆడపడుచులు, అన్నతమ్ముళ్లకు రాఖీ కడతారు. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షణగా ఉంటానని రక్షాబంధనం ద్వారా తెలియజేస్తారు. అంతటి పండుగను దేశంలో అన్ని మతాల వారు జరుపుకుంటున్నారు. ముఖ్యంగా హిందువులకు ప్రధానమైన పండుగల్లో ఇదీ ఒకటి. దీనికి చారిత్రక ప్రాశస్త్యం ఉండటం వల్ల ఈ రోజుల్లో రక్షాబంధన్‌కి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ సంవత్సరం ఆగస్ట్ 12న ఈ పండుగను జరుపుకుంటున్నారు. సోదరి, సోదరుడి మధ్య ప్రేమ అనుబంధాల పండుగ అదే రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులను అంబాసీడర్‌లుగా ఎంపిక చేయడం జరిగిందని వీరికి 10 నెలల నుండి విద్యాశాఖ తరపున ఆన్‌లైన్‌లో జూమ్ మీటింగ్ లు ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై బోధించడం జరిగిందని అన్నారు. ఆన్ లైన్ మోసాలను విద్యార్థులు, విద్యావంతులు గమనించాలని, నగదు పంపిణీ బ్యాంకు లావా దేవీల ద్వారా జరుగుతున్నందున ఆన్ లైన్ మోసగాళ్లు ఎక్కువ అవుతున్నారని అపరిచితంగా వచ్చే ఎస్ఎంఎస్‌లు, ఓటిపిలకు, ఫోన్ కాల్ లకు స్పందించవద్దని తెలిపారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలోనే విద్యార్థులు మొబైల్ లను వినియోగించాలని, సెల్ ఫోన్‌లో ఎక్కువ ట్యాప్‌ల గురించి తెలిసేది విద్యార్థులకు అని ఆకర్షించే యాప్‌లను అనుమతించవద్దని విద్యాకు సంబంధించిన యాప్‌లను మాత్రమే ఉపయోగించాలని ఆయన సూచించారు. లోన్ యాప్‌ల ద్వారా ప్రజలను మోసం చేస్తూ వారిని ఆకర్షింప చేస్తున్నారని లోన్ తీసుకున్న అనంతరం డబ్బులు కట్టాలంటూ వేధించడం జరుగుతుందని ఆన్ లైన్ మోసగాళ్ల పట్ల ప్రతి ఒక్కరు అ ప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. కాగా ఈ సందర్భంగా శిక్షణ పొందిన అంబాసిడర్ లకు, మెంటర్ లకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్, డీఈఓ జి. పాణిని, డిసిఈబి కార్యదర్శి విజయమ్మ, కో ఆర్డినేటర్ రమాదేవి, డిఎస్పీ దేవేందర్ రెడ్డి, పీటీఎం ఇంచార్జి, సి.ఐ రవీందర్, సైబర్ వింగ్ ఎస్సై వెంకటేష్, ములుగు ఎస్సై ఓంకార్ యాదవ్ వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ ప్రభుత్వం సాధించిందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్, డిఎస్పీ సదయన, ఆర్డీవో కొమురయ్య, జిల్లా అధికారులు సూర్యనారాయణ, డా॥ సుధాకర్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దార్ నాగభవాని, తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

రక్షాబంధన్‌ను పురస్కరించుకొని ఐటి మున్సిపల్ శాఖ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ రాఖీ పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని సోదరీమనులందరితో కేటిఆర్ విడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారన్నారు. అనారోగ్యం బాగా లేనందున ఈ విధంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీడియో కన్ఫరెన్స్‌లో కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో మహిళా ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు సోదరీమణులందరు కలిసి ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి రాఖీలు కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

**మతాల పేరుతో అల్లర్లకు ప్రేరేపిస్తున్నారు**

**పోడు రైతులకు పట్టాలివ్వాలి**

**సీఎల్పీ నేత భట్టి విక్రమార్క డిమాండ్**

ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం

స్వాతంత్ర్య సంగ్రామంలో వీరోచితంగా పోరాడిన ముస్లిం మైనార్టీల చరిత్ర లేకుండా చేయాలని బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గురువారం ఆజాదీకా గౌరవ్ యాత్రను మూడవరోజు ఖమ్మంలో నిర్వహించారు. గోపాలపురం, వెంకటాయపాలెం, తనికెళ్ల, కొణిజర్ల మీదుగా రాత్రికి పల్లిపాడుకు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కొణిజర్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో హిందువులతో పాటు ముస్లింలు, మైనార్టీలు పెద్దఎత్తున పాల్గొన్నప్పటికీ వారి చరిత్ర లేకుండా చేయాలని బిజెపి దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.



**పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి**

అకాల వర్షాలు, గోదావరి వరద ముంపుతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఎకరానికి 15వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట పొలాలు నీట మునిగి నెలరోజులు కావస్తున్నా క్షేత్రస్థాయిలోకి అధికారులను ప్రభుత్వం పంపించకుండా జాప్యం చేయడంపై మండిపడ్డారు. అధికారులను పంట పొలాలకు పంపించి పంటనష్టం అంచనా వేయించాలని ప్రభుత్వానికి సూచించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు అవుతున్న ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. పోడు రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరైంది కాదన్నారు. పోడు సాగు చేస్తున్న రైతులను గుర్తించి వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వడం చేతకాకుంటే పోడు చేసే రైతుల జోలికి ప్రభుత్వం పోవద్దని హెచ్చరించారు. పోడు రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, వైరా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీనాయక్, కాంగ్రెస్ మండల ఇన్‌ఛార్జి వడ్డె నారాయణరావు, ఎంపీటీసీలు వడ్డె రమాదేవి, బానోతు పద్మ, ఎ.కృష్ణార్జున్‌రావు, డి.నాగమణి, సర్పంచులు కృష్ణారావు, దానియేలు, కమటాల రేణుక, జిల్లా మహేష్, కాంగ్రెస్ నాయకులు కె.కిషోర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని సూపర్‌బజార్ సెంటర్ నందు గల శ్రీకోమల హై స్కూల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ముందుగా ప్రార్థన అనంతరం 75 స్వాతంత్ర్య ప్రతిబింబించే విధంగా విద్యార్థులచే 75వ నెంబర్ రూపొందించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పలివెల రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కళాకారులు పెద్దసంఖ్యలో భాగస్వామ్యం కావాలి

**అదనపు కలెక్టర్ ఎన్.మధుసూధన్**

**14న భక్తరామదాసు కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు**

ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 11

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు పురస్కరించుకొని ఈనెల 14న ఆదివారం స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సాంస్కృతిక కార్య క్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనవలసిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. ఒగ్గుకథ, జానపద, కూచిపూడి, భరతనాట్యం, కోలాటం, చిందయక్షగానం, బంజారా, దప్పు, బుర్రకథ, పల్లెసుద్దులు తదితర అన్ని కళారూపాల్లో ప్రదర్శనలు ఇవ్వవచ్చని ఆయన తెలిపారు. ప్రదర్శనల్లో దేశభక్తి, జాతీయభావానికి సంబంధించిన శీర్షికలు ఉండాలన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో పాలుపంచుకోవడం ఒక సువర్ణ అవకాశంగా భావించి కళాకారులు పెద్దసంఖ్యలో భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. స్వచ్ఛందంగా పాల్గొనే వారు నేడు శుక్రవారం సాయంత్రం 5 గంటల లోగా జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజల్లో స్ఫూర్తి నింపుతున్నాయి

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 11

అమరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో గురువారం ఉదయం ఫ్రీడం 2కె రన్‌ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్‌తో కలిసి ఛైర్మన్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుండి ఐకారం వరకు రెండు కిలోమీటర్ల మేర ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్లేయుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చే క్రమంలో ఎంతో మంది అమరులయ్యారని వీరందరినీ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ కార్యక్రమాలు ప్రజల్లో స్ఫూర్తిని నింపుతున్నాయని పేర్కొన్నారు. ఫ్రీడమ్ రన్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, యువకులు, పాఠశాల విద్యార్థులు అన్ని వర్గాలవారు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారని తెలిపారు. 2కెరన్ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్.మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి శబరీష్; జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ లక్ష్మీప్రసన్న, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నియంత్రించేది నేటితరం విద్యార్థులే

## వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి




**వరంగల్ క్రైం, ఆగస్టు 11, ప్రభాతవార్త**
రానున్న రోజుల్లో సైబర్ నేరగాళ్ల సామాన్య ప్రజలు మోసపోకుండా నియంత్రించేది నేటి విద్యార్థులేనని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రాష్ట్రంలో సైబర్ నేరాలను నియంత్రించడంలో విద్యార్థి దశ నుంచే చిన్నారులకు సైబర్ నేరాలపై అవగాహణ కల్పించడంలో భాగంగా ఉమెన్ సెఫ్టీ వింగ్ తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ హన్మకొండ, జనగామ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల్లో ఎంపిక చేసిన ఎనిమిది, తొమ్మిదో తరగతి బాలబాలికలకు సైబర్ రాయబార్లుగా నియమిస్తూ సైబర్ నేరానికి గురైన బాధితులుచేపట్టాల్సిన చర్యలపై విద్యార్థులకు పది నెలలు అవగాహణ అందించడం జిగింది. ఈ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమాన్ని గురువారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశాన్ని పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ గోపిముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిపోతున్న కొద్ది సైబర్ నేరగాళ్లు ఇదే టెక్నాలజీని వినియోగించుకొని నేరాలకు పాల్పడుతూ సామన్య ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. అందరి చేతుల్లో ఆండ్రాయిడ్ ఫోన్లు అందుబాటులోకి రావడం సైబర్ నేరగాళ్ళు మరింత సులభంగా వివిధ మార్గాల్లో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. భవిష్యత్తులో సైబర్ నేరాలకు గురికాకుండా వుండేందుకు పాఠశాల దశ నుంచి విద్యార్థులకు సైబర్ నేరాలపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేయడంతో మహిళల భద్రతకు సంబంధించి షీటీం రూపొందించిన పుస్తకాలను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అశోక్ కుమార్, వెంకటలక్ష్మి, సీతారాం, అదనపు డీసీపీలు వైభవ్ గైక్వాడ్, పుష్పారెడ్డి, వరంగల్ జిల్లా విద్యాశాఖ అదికారి వసంత ఏసీపీలు ఇన్స్పెక్టర్లు షీటీం అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సాకరాసి కుంట నాలపై నిర్లక్ష్యమేల

**నాలుగు నెలలుగా నిలిచిపోయిన నాలా నిర్మాణ పనులు**
**రాకపోకల్లో అవస్థలు పడుతున్న అండర్ రైల్వే గేటు ప్రాంత వాసులు**
**బీజేపీ తూర్పు ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు**

**వరంగల్ తూర్పు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
నాలుగు నెలలుగా అండర్ రైల్వే గేట్ సాకరాసికుంట రోడ్డుపై నిలిచిన నాలా నిర్మాణ పనులతో వచ్చిపోయే ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని బీజేపీ తూర్పు ఇంచార్జ్ కుసుమసతీష్ బాబు అన్నారు. గురువారం వరంగల్ తూర్పు బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో మూడు రోజుల నిరసన దీక్షలు మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు కొండేటి శ్రీధర్ మార్తినేని ధర్మారావులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో అధికార ప్రజాప్రతినిధులు అధికారులు అభివృద్ధి పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్లు అధికార పార్టీ నాయకులు బినామీలే కావడంతో అడిగేవారే లేకుండా పోయిందని, అభివృద్ధి పేరుతో అడ్డగోలుగా రోడ్లను తవ్వి వదిలేశారన్నారు. లక్ష పైబడి ఉన్నఅండర్ రైల్వే గేట్ ప్రాంత ప్రజలు వచ్చిపోయే ప్రధాన రహదారి సాకరాసి కుంట కల్వర్టు నాలాను తవ్వి వదిలేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యుడు రత్నం సతీష్ షా, సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన ఉపాధ్యక్షులు ఎరుకల రఘునాథ్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, డివిజన్ అధ్యక్షుడు కొంక భాస్కర్, పనిగల శ్రీనివాస్, మాచర్ల రవీందర్, దీన్ దయాల్, చిలువేరు రాజేందర్, మాదాసు రాజు, చింతరాజు, సముద్రాల పరమేశ్వర్, తిరుపతి రెడ్డి సాంబయ్య యాదవ్, కొంక భాస్కర్, రత్నం సతీష్ షా, బన్న ప్రభాకర్, కోట సతీష్, ఎల్లబోయిన చంద్రమోహన్, మాచర్ల దీన్‌దయాల్, పుప్పాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# భూ సమస్యల పట్ల రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య దోరణి

## మండల సభలో పలువురి సభ్యుల అసహనం



**చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**
భూసమస్యలను పరిష్కరించడంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు సభ్యులు ఆరోపించారు. చెన్నారావుపేట మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వివిధ శాఖల వారిగా సమీక్షా కొనసాగింది. రెవిన్యూ శాఖ సమీక్షకు డిప్యూటి తహసీల్దార్ రాగా జడ్పిటిసి బానోతు పత్తినాయక్, పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఎస్ఆర్ఎస్పి కాల్వ క్రింద రైతుల పంటల సాగు చేస్తున్నారన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం పట్టాదారు పాస్‌బుక్కులు జారిచేయగా వారికి ప్రభుత్వ ప్రోత్సాహం అందేదన్నారు. అలాంటిది గత ఏడాది నుండి అకస్మాత్తుగా రైతుల పట్టాలు రద్దు అయ్యాయన్నారు. సాంకేతిక తప్పిదాలు లేదంటే అధికారుల తప్పిదం మూలంగా ఎంతో మంది రైతులు నష్టపోయారన్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఆయకట్టు రైతులందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కాగా చెన్నారావుపేటలోని కోపాకుల చెరువు ఆయకట్టు క్రింద నెలకన్న భూముల సమస్యలను నేటికి పెండింగ్‌లో ఉన్నాయని వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. తమ చేతుల్లో ఏమిలేదని రైతులు కార్యాలయం వెళ్లాలని చెబుతున్నారన్నారు. ఇలాంటి అధికారులు రైతుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి నేటికి పెండింగ్‌లోనే ఉంచుతున్నారన్నారు. వీరితో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళా శిశు సంక్షేమం, ఉపాధిహామి, త్రాగునీటి సరఫరా వంటి శాఖలపై సమీక్ష కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త**
గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉదో ్యగులకు పనికి దగ్గ జీతం నెలకు 19500 రూపాయలు ప్రభుత్వం అందించడంత పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగులు తహసీల్దార్ కార్యాలయం ఎంపిడివో కార్యాలయంలో గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌కేవి సంఘం మండల అధ్యక్షుడు పదాల రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా రెండు లక్షల నుండి ఐదు లక్షల వరకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కనీస జీతం 19500 ఉండేవిధంగా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు సహజంగా మరణించిన ఉద్యోగులకు సైతం ఈ భీమా వర్తింప జేసేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సమస్య పరిష్కారం త్వరితగతిన చేయాలని లేని పక్షంలో




పంచాయతీ ఉద్యోగ ఆధ్వర్యంలో ఉద్యమ ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# బండోవర్ ఉల్లంఘిస్తే పిడి యాక్టు



**నర్సింహులపేట,ఆగస్టు 11,ప్రభాతవార్త**
బండోవర్ కేసులు ఉల్లంఘిస్తే పిడి యాక్టు కేసులు నమోదు చేస్తామని తొర్రూరు ఎక్సైజ్ సిఐ రాజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బొడ్డి తండాకు చెందిన గుగులోతు బాలు గతంలో నాటుసారా,నల్లబెల్లం విక్రయిస్తూ పట్టుబడగా తహశీల్దార్ ముందు బైండోవర్ అయ్యారు. ఈ క్రమంలో తిరిగి అదే పనిగా నాటుసారా,బెల్లం విక్రయిస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుపడటంతో రూ. 1లక్ష జరిమాన విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాసులు,రవళితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం చోరిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**గార్ల, ఆగస్టు11 ప్రభాతవార్త:**
మండల పరిధి సీతంపేట గ్రామానికి చెందిన బోడ రమేష్ తన ద్విచక్రవాహనం మండల కేంద్రంలో చోరి జరిగినట్లు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై బాణోత్ వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీతంపేట గ్రామం నుండి బుధవారం కిరాణసరుకులు కొనడానికి మండల కేంద్రానికి వచ్చినట్లు, ఈక్రమంలో తన ద్విచక్రవాహనాన్ని పార్కుచేసి అనంతరం సరుకులు తీసుకొని తిరిగి వచ్చేటప్పటికి తన ద్విచక్రవాహన కనిపించలేదని రమేష్ తన పిర్యాదులో పేర్కొన్నాడని, సంబందిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అధికారులు దాడి చేయడం బాదాకరం



**నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త**
నిషేదిత పురుగుల మందులు విక్రయిస్తున్నారని పేర్కొంటూ హైకోర్టు స్టే ఇచ్చిన మందుల కోసం ఫర్టిలైజర్ షాపులపై టాస్క్‌ఫోర్సు పోలీస్ అధికారులు దాడులు చేసి అనవసరంగా కేసులు నమోదు చేయడం బాదాకరమని ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలుపడంతో పాటు షాపు యజమానులపై అధికారులు చేయి చేసుకోవడం పట్ల నిరసనవ్యక్తం చేస్తూ గురువారం ఫర్టిలైజర్ షాపును బంద్ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ తమవద్ద అనుమతులతో కూడిన గ్లైపోసెట్, అమోనియం సల్ఫయిట్‌ను నిషేదిత గడ్డిమందుగా అధికారులు స్వాధీనం చేసుకొని ఆపై షాపు యజమానులపై చేయి చేసుకొని కేసు నమోదు చేయడం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సంబందిత ఉన్నతాధికారులు విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త**
ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకుంటున్నామని ఆదేశాలు జారి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి ఫీల్డ్ అసిస్టెంట్లు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం ప్రజలకు సేవలు అందేలా పాటుపడుతున్నారన్నారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించే విధంగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు రమేష్, కొనకటి లింగమూర్తి, బాలునాయక్, నర్సయ్య, రవి, భాస్కర్, ఐలయ్య, సుమలత, జయ, కవిత, శారద, స్వర్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## పర్వతగిరి పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలు



పర్వతగిరి, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వజ్రోత్స వాలలో భాగంగా విద్యార్థులు, యువకులతో ఫ్రీడమ్ రన్‌ను జడ్పీటిసి సింగిలాల్, ఎంపిపి కమలాపంతులు జెండా ఊపి ప్రారంభించారు. ఫ్యాక్స్ చైర్మన్, వైస్‌ఎంపిపి, స్థానిక సర్పంచ్‌లు, యంపిటిసిలు, ఉపసర్పంచ్, తహసీల్దార్, ఎంపిడివో, యంపివో స్థానిక సర్పంచ్ ఎంపిటిసిలు, ఉపసర్పంచ్, తహసీల్దార్, ఎంపిడివో, ఎంపివో, ఏపీవో, సబ్ ఇన్‌స్పెక్టర్,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు హెడ్మస్టర్ ఉపాధ్యక్షులు పార్టీ శ్రేణులతో జడ్పికోఆప్డె సభ్యులు వమ్మద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపి కొండేటి శ్రీధర్

నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పర్వతగిరి మండల కేంద్రంలో ఎంఆర్వో కార్యాలయం ముందు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. వీఆర్ జేఏసీ 18వ రోజు నివదిక సమ్మెకు వీఆర్ఏలు సంఘీభావం తెలిపి భారతీయ జనతా పార్టీ తరుపున తమ పూర్తి మద్దతును వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్‌కి ఎన్నికల సమయంలో అవసరం ఉన్నప్పుడు ఉద్యోగాలను వాడుకోవడం బాగా తెలిసిన గద్దెనెక్కొన తర్వాత వారి సమస్యల పరిష్కారానికి మాత్రం కుదరట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మహంకాళి, ఇన్‌చార్జి పర్వతగిరి మండల అధ్యక్షులు బన్న ప్రభాకర్, సీనియర్ నాయకులు జలందర్, పర్వతగిరి మండల అధ్యక్షులు బానోతు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు వినోద్, యువమోర్చా సంతోష్‌కుమార్, వడ్డెల్లి సుధాకర్, శ్రావణ్, యాకయ్య పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధి సీఎం కేసిఆర్ పెద్ద పెద్దపీట

రాయపర్తి, ఆగస్టు 11, ప్రభాతవార్త

దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలోని చారిత్రాత్మక స్వయం వ్యక్త శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్‌నిర్మాణం ఆలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా గురువారం సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చిత్రపటాలకు ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక సర్పంచ్ గూబ యాకమ్మ, స్థానిక ఎంపిటిసి భూక్య గోవింద్, నాయకులు మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మండల పార్టీ నాయకులు గొట్టం ప్రతాప్‌రెడ్డి, ఉపసర్పంచ్ మంద సునీత, యాకుబ్‌రెడ్డి, పొన్నం కుమార్, సంకినేని ఎల్లస్వామి, చందురామ్ పాల్గొన్నారు.




# అనుబంధానికి రక్షాబంధన్

### అన్నా చెల్లెల్ల అనురాగానికి ప్రతీక

### రాఖీ దుకాణాలతో కళకళలాడిన వీధులు

పరకాల- ప్రభాతవార్త

సోదరీ సోదరుల అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తోంది. సోదరి ప్రేమ, అనురాగం, అప్యాయత, రక్షణగా నిలిచేతత్వం విశాల దృక్పథం మేలవింపుగా రాఖీ పండుగను పేర్కొంటున్నారు. కుటుంబంలో చిన్నప్పటినుంచి అప్యాయతను పచ్చుకుంటూ కష్ట సుఖాల్లో కలిసి ఉండి అనుబంధాలను చాటుకుంటున్న సోదరీ సోదరులు రక్షాబందన్‌తో తమ ప్రేమ మరింత బలపడుతుంది. అన్నా చెల్లెల్లు, అక్కాతమ్ముల మధ్య ప్రేమ అప్యాయతలకు చిహ్నంగా జరుపుకునే పండుగ రక్షాబందనం రక్తసంబందీకులు లేకున్నా మన కోసం అండగా నిలిచే అప్తుల్ని సమాజం అందిస్తుంది. అలాంటి వారికి రాఖీలు కట్టి సోదర భావాన్ని పెంపొందించుకునేందుకు రాఖీ పౌర్ణమి మంచి సందర్భం మానవీయ సంబందాలను పటిష్టం చేస్తూ సోదర ప్రేమకు ప్రతి రూపంగా నిలిచే రక్షాబందన్ సాంప్రదాయ బద్ధమైన మన విలువలు ఉట్టిపట్టేల చేస్తుంది. ఉన్మాద తత్వం విచక్షణ వంటి వెక్కిలిచేష్టలు పేట్రేగి పోతూ మానవత విలువలు మంట కలుస్తున్న ప్రస్తుత ఆధునిక యుగంలో రాఖీ పౌర్ణమి తమ విశిష్టతను చాటిచెబుతూ సోదర ప్రేమ పటిష్టతకు దోహదపడుతుంది. సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని శుక్రవారం ఘనంగా జరుపుకోనున్నారు.అన్నా చెల్లెల్లు అక్కా తమ్ముళ్లకే రక్షాబందన్ పరిమితం కాదు. స్నేహానికి ఈ రక్షాబందన్ ప్రతీకగా నిలుస్తుంది. విలువలతో కూడిన ప్రేమను ఆస్వాదించే వారు ఎవరైనా సరే రాఖీ వేడుకల్లో మునిగి తేలాల్సిందే. ప్రతీ యేటా శ్రావణమాసంలో వచ్చే రాఖీ పర్వదినాన్ని కులమతాలకు అతీతంగా మన రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు జరుపుకుంటున్నారు. శ్రావణ మాసంలో వచ్చే పండుగను శ్రావణ పండుగగా రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు. రాఖీ వెనుక ఎన్నో పురాతన కతలు ఉన్నాయి. రాఖీ పండుగ వచ్చిందంటే ఇల్లంతా సందడిగా ఉంటుంది. అన్నా చెల్లెల్లకు అక్కా తమ్ముళ్లకు ఇది అతిపెద్ద పండుగ దూర ప్రాంతాల్లో సైతం వారు వచ్చిరాఖీలు కట్టించుకొని మిఠాయిలు తినిపంచుకుంటారు.

### దుకాణాలకు రాఖీ కళ....

ఆగస్టు 12 నాడు రాఖీ పౌర్ణమి ఉండడంతో దుకాణాలలో విభిన్న రకాల రాఖీలు కొనేదుకు మహిళలు ఆసక్తి చూపుతున్నారు. ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దుకాణాల్లో పలు రకాల రాఖీలను అందుబాటులో ఉంచారు. రూ.5 నుంచి మొదలుకొని రూ.200 ఆపై కూడా లభిస్తున్నాయి. మహిళలు యువత రేట్లు పట్టించుకోకుండా కొనుగోలు చేస్తున్నారు.

### స్వీట్ల దుకాణాల్లో సందడి....

రాఖీ పౌర్ణమి వచ్చిందంటే స్వీట్ల దుకాణాలు సందడిగా మారుతాయి. రాఖీలు కొనుగోలు చేసిన మహిళలు, చిన్నారులు స్వీట్లను కొనుగోలు చేస్తారు. దీంతో పాటు ప్రాంతాల్లో ఉన్న స్వీట్ల దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి.



# మది నిండా... మువ్వన్నెల జెండా

### జాతీయ స్ఫూర్తితో పరకాలలో ఫ్రీడమ్ రన్

పరకాల, ఆగస్టు 11, ప్రభాతవార్త

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పరకాల ఏసీపీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ఫ్రీడమ్ రన్‌కు పరకాల పట్టణ ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు స్వచ్చంద సంస్థ ప్రతినిధులు మహిళలు యువకులు జాతీయ పథకాలతో మది నిండా జాతీయ సమైఖ్యతను నింపుకొని జైజైమాత భారత మాత... జై.. జవాన్... జై కిసాన్ అంటూ వంటి నినాదాతలో మరోమారు పట్టణం మారు మోగింది. పట్టణంలోని వీధులన్నీ పోలీసులు అధికారులు తమ ఆధీనంలో తీసుకొని ట్రాఫిక్‌కు ఎటుంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం మేరకు అజాదికా అమృత్ మహోత్సవ్ పేరిట దేశవ్యాప్తంగా జరుపనున్న ఉత్సవాలను పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించామని ఏసీపీ జూపల్లి శివరామయ్య తెలిపారు. ఆగస్టు 22 వరకు అజాదీకా మృత్ మహోత్సవ్ పేటిట దేశవ్యాప్తంగా జరుపనున్న ఉత్సవాలను పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నామని ఏసీపీ జూపల్లి శివరామయ్య తెలిపారు. ఆగస్టు 22 వరకు అజాదీకా అమృత్ మహోత స్వ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. వప్రజోత్సవాల్లో భాగంగా ఫ్రీడమ్ రన్ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. అజాదీకా అమృత్ మహోత్సవాలను ప్రజలందరికి శారీరకంగా దృడం చేయాడమే లక్ష్యంగా ఫ్రీడమ్ రన్ కార్యక్రమం చేపట్టామని, ప్రతి మనిషి ప్రతి రోజు కనీసం అరగంట సమయం వ్యాయామం చేయాలని దీని వల్ల శారీరంగా దృడంగా ఉంటారని ఏసీపీ తెలిపారు. మనిషి శారీరకంగా దృఢంగా ఉంటే వ్యాదుల భారిన పడే అవకాశం తగ్గుతుందని అందరు తప్పనిసరిగా వ్యక్తిగత ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాలని సూచించారు. విద్యావంతులు, విద్యార్థులు ఫిట్‌నెస్ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అందరికి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి రోజు కొంత సమయం వ్యాయమం చేయడమే వల్ల శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఒబేసిటి నీరస్వం, సోమరితనం దూరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, ఎంఇవో,, ఎంపిపి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ చైర్మన్ కౌన్సిలర్లు, పరకాల సిఐ కిషన్, పరకాల ఎస్ఐ ప్రశాంత్‌బాబు, ఎస్ఐ శివకృష్ణ, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురాలి

### ఇంటింటికి జాతీయ జెండాల పంపిణి



పరకాల, ఆగస్టు 11, ప్రభాతవార్త

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పేర్కొన్నారు. భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రాథమికంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాలను పరకాలలో వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత తన వార్డులో ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను అందజేశారు. మరోవైపు మున్సిపల్ కౌన్సిలర్లు, తమ వార్డు, వార్డుల్లో మున్సిపల్ జవాన్లు సిబ్బంది, ఆర్పిలు ప్రతి వార్డుల్లో ఇంటింటికి వెళ్లి మువ్వెన్నల జెండాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఫాతిమా హమీద్, తిరుపతి, వార్డు అధ్యక్షులు బిచ్చు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రేండ్ల సమ్మయ్య, ఆర్‌పి సుజాత, యూత్ నాయకులు ఆశీష్ తదితరులు పాల్గొన్నారు.

### 15వ వార్డులో....

ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆదేశాల మేరకు 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ సుజాత సాయితిరుపతిరెడ్డి వార్డులో ఇంటింటికి తిరుగుతూ జాతీయ పథకాలను అందంచారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి అజీమియా, సాయి, సతీష్, షాకేత్, అడ్వకేట్; సురేష్‌రెడ్డి, రామాచారి, పోచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ఫ్రీడమ్ రన్

రాయపర్తి, ఆగస్టు 11, ప్రభాతవార్త

75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా రాయపర్తి మండల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడమ్ రన్ మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి రాగనే గూడెం గ్రామం వరకు నిర్వహించే 3కే రగన్ జెండా ఊపి ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీవో జి.కిషన్‌నాయక్, ఎస్ఐ బండారి రాజులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ రామచంద్రరెడ్డి, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కెమిస్ట్రిలో పాలబిందెల రాంబాబుకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



కేయూలో కెమిస్ట్రీ విభ్యాగానికిచెందిన పాలబిందెల రాంబాబుకు కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ ప్రకటించినట్లు పరీక్షలనియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి తెలిపారు. డాక్టర్ రాంబాబు అసిస్టెంట్ ప్రొఫెసర్ కాసుల మమత పర్యవేక్షణలో "థియాజోల్ లింక్డ్ బయోలాజికల్లీ పోటెంట్ నోవెల్ హెటెరోసైక్లిక్ స్కేఫోల్డ్స్ : సింథసిస్, క్రిస్టల్ స్ట్రక్చర్, బయోలాజికల్ ఎవాల్యూయేషన్ అండ్ మోలిక్యూలర్ డాకింగ్ స్టడీస్" అనే అంశంపై తన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈసందర్భంగా డాక్టరేట్ వచ్చిన పాలబిందెల రాంబాబును పలువురు బోధన, బోధనేతర సిబ్బంది,తోటిపరిశోధకులు అభినందించారు.

## వైస్‌ఛాన్సలర్‌కు రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగినిలు



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

కేయూ విశ్వవిద్యాలయ బోధనేతర మహిళా ఉద్యోగులు వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌కు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డికి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డిలకు గురువారం రాఖీలు కట్టారు. ఈకార్యక్రమంలో మహిళా ఉద్యోగినిలు తదితరులు పాల్గొన్నారు.

## వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన గెజిటెడ్ ఉద్యోగుల ప్రతినిధులు



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

నూతనంగా ఎన్నికైన గెజిటెడ్ ఉద్యోగుల ప్రతినిధులు వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌ను మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. వైస్‌ఛాన్సలర్‌ను కలిసిన వారిలో డాక్టర్ సుజాత, డాక్టర్ జవేర్, హబీబుద్దీన్, లింగంపల్లి రాము, కె.శ్రీలత ఉన్నారు.

## ఆడపిల్లల రక్షణకై నిలుద్దాం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్

**ఖిలావరంగల్, ఆగష్టు 11, ప్రభాతవార్త**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రంగశాయిపేట లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్ల కార్యదర్శి యార ప్రశాంత్ విద్యార్థులతో కలిసి రాఖీలు కట్టించుకోవడం జరిగింది అనంతరం ఆయన విధ్యార్థులతోమాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్లలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలోరోజురోజుకు అత్యాచాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల క్రితమే నల్గొండ జిల్లాలో నవనయ అనే విద్యార్తిని పై ప్రేమ పేరుతో అతి కిరాతకంగా దాడిచేయడం ఇటీవల జిల్లాలో కీచక ఉపాధ్యాయుని ఉదాంతం చాలా బాధాకరం అన్నారు. స్వాతంత్రం వచ్చి 35 సంవత్సరాలు అయినా దేశంలో రాష్ట్రంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. రోజురోజుకు కాలం మారుతున్న కూడా విజ్ఞానం ఎంత పెరిగినా స్త్రీల మీద వివక్షత ఏ మాత్రం తగ్గడం లేదన్నారు. ఎటు చూసినా లైంగిక వేధింపులు ఆత్మహత్యలు, అత్యాచారాలు, జరుగుతున్నటువంటిపరిస్థితుల్లో రాష్ట్రంలో నెలకొందన్నారు. పకడ్బందీగా అమలు చేయాల్సిన పనులు చట్టాలను పాలకులు నీరుగారుస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ఇలాంటివి పునరావృతం కాకుండా నిర్భయ లాంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అత్యాచార నిర్మూలనకై విద్యార్థులంతా ఆడపిల్లల రక్షణకై నిలుద్దామని ఈ సందర్బంగా పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, రమేష్, శ్రీనివాస్ కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్బ్స్ కమ్యూనికేషన్ కౌన్సిల్‌లోకి రాజ్‌రెంటాలను ఆహ్వానించడం గర్వకారణం

**రాయపర్తి, ఆగస్టు 11, ప్రభాతవార్త**

ప్రముఖ గ్లోబల్ ఐటి ఇంజనీరింగ్ సొల్యూషన్, ఫ్లోవైడర్ ఫోర్బ్ కమ్యూనికేషన్ కౌన్సిల్‌లోకి మండలంలోని రాగన్న గూడెం గ్రామానికి చెందిన రాజ్‌రెంటాలను ఆహ్మానించడం గర్వకారణంగా ఉందని రాగన్న గూడెం సర్పంచ్ రెంటాల గోవర ్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అమెరికాలోని టెక్‌వేవ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కావడంతో పాటు ఫోర్బ్స్ కమ్యూనికేషన్ కౌన్సిల్‌లో మా గ్రామానికి చెందిన మా అన్న కుమారుడైన రాజ్ రెంటాలకు చేరడం రాగన్నగూడెం గ్రామానికి ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు.

## ఆదర్శలో ముందస్తు రక్షా బంధన్ సంబరాలు

**కాటారం, ఆగస్టు 11, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ముందస్తు రాకీ సంబరాలను నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఒకరికొకరూ రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**పాలకుర్తి, ఆగస్టు11, ప్రభాతవార్త:**

రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆజాదీకి గౌరవ్ యాత్ర గురువారం పాలకుర్తిలోని సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మండలకేంద్రం నుంచి పాలకుర్తి నుంచి తొర్రూరు(జె) శాతాపురం వరకు రాఘవరెడ్డి పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలగం కుమార్, సర్పంచ్‌లు జలగం నాగభూషనం, హేమలత, పుల్లయ్య, ఎంపీటీసీలు మౌనిక భాస్కర్, పుష్పలీల, నాగయ్య, నాయకులు మల్లారెడ్డి, గాదెపాక భాస్కర్, కడుదూరి ప్రభాకర , కత్తుల రాజు, రమేష్, యాకయ్య, సంపత్, అయిలయ్య పాల్గొన్నారు.

## మృతురాలి పాడెమోసిన ముక్కెర

**బచ్చన్నపేట, ఆగస్టు11, ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండలంలోని దబ్బగుంటపల్లి గ్రామ వాస్తవ్యులు మండలగూడెం గ్రామానికి చెందిన అనుప నవీన్ తల్లి అనుప లలిత గురువారం మృతిచెందింది. ఈవిషయం తెలుసుకున్న సామాజికవేత్త, మానవతా వాది బీజేపీ రాష్ట్రనాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నివాళులర్పించారు. ఈసందర్భంగా అంత్యక్రియలలో భాగంగా మృతురాలి పాడెను మోసారు. వారి వెంట దబ్బకుంటపల్లి సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ రాపాక రాజు, వార్డుసభ్యులు కొంతం దయాకర్, దాసరిసత్తయ్య, బండకింది చంద్రం, లింగంపల్లి ఉపేందర్, కళ్యాణ్, కొంతం స్వామి, నీలం సిద్దులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 43వ డివిజన్‌లో జాతీయ జెండా పంపిణీ

**మామునూర్, ఆగష్టు 11, ప్రభాతవార్త**

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా 43డివిజన్‌లోని నాయుడు పంపు వినయ్ గార్డెన్‌లో భారతీయ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆగస్టు 15న ప్రతి ఇంటిలో జాతీయ జెండాలను ఎగరవేయాలని తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు 43వ డివిజన్‌కార్పోరేటర్ అరుణ విక్టర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఇంటింటా జాతీయ జెండాలను ఎగురవేసి మన దేశభక్తిని ప్రపంచ నలుమూలలా చాటాలని కార్పోరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాలను పంపిణీ చేయాలని ఆర్పీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కల పెల్లి స్పందన్ గౌడ్, డివిజన్ మహిళలు ఆశా వర్కర్లు మున్సిపాలిటీ సిబ్బంది ఎస్పై సాటిలైజర్ వెంకన్న జవాన్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశ నాయకుల చిత్రపటాల భహుకరణ

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన బరుపాటి విజయ్‌కుమార్ వినయ్‌కుమార్ సోదరులు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న దేశ నాయకుల ఫోటో ఫ్రేమ్‌తో కూడిన చిత్రపటాలను పాఠశాల ప్రదానోపాధ్యాయులు అచ్చె సుదర్శన్ గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి లకు అందజేశారు.ఈ సందర ్భంగా వారిని గ్రామ సర్పంచ్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## కేయూ పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

కేయూలో ఈనెల 27నుంచి వచ్చేనెల 9వరకు నిర్వహించే పీజీ 4వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని పీడీఎస్‌యు ప్రతినిధి బృందం కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28న పోలీస్‌కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరక్షీలు నిర వ్హిస్తామని ప్రకటించడంతో యూనివర్శిటీలో కొంతకాలంగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, పీజీ నాల్గవ సెమిస్టర్‌పరీక్షలను రీషెడ్యూల్ చేసి సెప్టెంబరులో నిర్వహించాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు కోటేశ్వర్, రమేష్, క్రాంతి, సాగర్, సుమన్, సాయికిరణ్, శ్రీపాల్, రవికుమార్, ప్రశాంత్, శ్రావణ్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో స్వాతంత్ర అమృత మహోత్సవ కార్యక్రమం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్వాతంత్ర అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులు, అధ్యాపకులు కలెక్టర్ కార్యాలయం వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యబన్న ఐలయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి75సంవత్సరాలు అయిన సందర్భంగా అమృత మహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కారణంగా విద్యార్థులకు స్వాతంత్రోద్యమంపై వ్యాసరచన పోటీలు, నాటికలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పదిరోజులపాటు కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు,గడిచిన 75సంవత్సరాలలో దేశం అభివృద్ధిపై ఇంకా సాధించాల్సిన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ బన్న ఐలయ్య తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి జాతీయజెండా ర్యాలీకి అందరు పాల్గొనాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా ఆగస్టు 12వ తేది ఉదయం 8గంటలకు విశ్వవిద్యాలయ పరిపాలన భవనంనుంచి ఎస్‌డీఎల్‌సీఈ కేంద్రం వరకు జాతీయ జెండా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు బోధన, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యబి.సురేష్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నర్సంపేట వార్త

## మహిళలు ఆర్థిక పరిపృష్టిని కలిగి ఉండాలి : ఎమ్మెల్యే




**నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**
మహిళలు అన్ని రంగాల్లో ముందుండి ఆర్థికంగా పరిపృష్టిని సాధించడం ద్వారా ఆ కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట రూరల్ ఆదర్శ మండల సమాఖ్య వార్షికత్సవ మహాసభ, మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంతో పాటు ఇటీవలజాతీయ అవార్డు పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి ఆ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ. సంపత్‌రావు, ఏపీడీ శ్రీనివాస్, ఏపీఎం మహేందర్,మండల ఎంపిపి మోతే కళావతి,పద్మనాభ రెడ్డి, పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమాన పర్చిన ఎంపిడివోపై కేసు నమోదు చేయాలి



**నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త**
భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేదావి డా.బిఆర్ అంబేద్కర్‌ను అవమాన పర్చిన నల్లబెల్లి ఎంపిడివో ఎన్.విజయ్‌కుమార్‌పై అట్రాసిటి కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ముందు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్‌తో పాటు తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక వేత్త ఆకుల సాంబారావు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన రాజనీతజ్ఞుడు భారత రాజ్యాంగాన్ని రచించిన మేదావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను చులకనగా మాట్లాడిన ఎంపిడివో విజయ్‌కుమార్ దళిత సంఘాలకు వెంటనే బేషరతుగా క్షమాపన చెప్పాలని వారు డిమాండ్ చేశారు. 75వ వజ్రోత్సవ స్వాతంత్ర్య కార్యక్రమంలో భాగంగా అధికారులకు శుభాకాంక్షలు తెలపడానికి వెళ్లిన దళిత సంఘాల నాయకుల ముందే ఇలా చులకనగా మాట్లాడటం బాదాకరమన్నారు. ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన త్రివర్ణ పథకాలు అందలేదని ఎంపిడివో దృష్టికి తీసుకెళ్లిన క్రమంలో అదేవిధంగా అంబేద్కర్ ప్రతిమను సైతం గ్రామాలలో ఇస్తే బాగుండూ అనే విషయాన్ని తెలియపరిస్తే దీనిపై ఆగ్రహం చెందిన ఎంపిడివో దళిత సంఘాల నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేయడం దళితుల పట్ల చిన్నచూపు ఉన్న విషయం బయటపడిందని వారు వాపోయారు. ఇలా అంబేద్కర్‌తో పాటు దళిత సంఘాలను అవమాన పర్చిన ఎంపిడివోపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్‌శాఖ వెంటనే ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

## ఘనంగా తీజ్ ఉత్సవాలు

**×ల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** మండలంలోని బజ్జుతండా గ్రామంలో ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలను నిర్వహించారు. చివరి రోజుగా పండుగను జరుపుకొని పండుగ ముగింపు రోజులో భాగంగా లంబాడీ సోదరుల ఆరాధ్య దైవమైన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సమీప చెరువులోని వారు పెంచిన ధాన్యపు నారును నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్‌సింగ్, డిఇఇ అర్జునాయక్, స్థానిక సర్పంచ్ పద్మ తిరుపతినాయక్, గ్రామ పెద్ద మనిషి జరుపుల కొమ్మాలు, సోమ్లా, శ్రీనివాస్, భద్రు, దస్రు, ఎల్లన్న, బాల్య పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

## పట్టణమంతా అలుముకున్న త్రివర్ణ రంగులు










**నర్సంపేట, ఆగస్టు 11,ప్రభాతవార్త**
స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌తో పాటు ఆర్డీవో పవన్‌కుమార్, సంపత్‌కుమార్ హాజరయ్యారు. నర్సంపేట పట్టణంలోని జాతీయ జెండా పంపిణి కార్యక్రమములో భాగంగా ఈ రోజు 2439 జాతీయ జెండాలను పట్టణంలోని ఆయా వార్డుల కౌన్సిలర్‌లు, వార్డు అధికారులు సమక్షంలో 24 వార్డులో పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మునిగాల వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నాయిని వెంకటస్వామి, మున్సిపల్ కమీషనర్ రతన్‌కుమార్, ఎంయివో కౌన్సిలర్ సభ్యులు తిరుమల దేవోజు, జుర్రు రాజు, లునావత్ కవిత, శీలం రాంబాబు, రామసహాయం, మునిముల రాజు, గండి రజిత, రాయిడి కీర్తి పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో.....

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపు మేరకు మండలంలోని అన్నిశాఖల ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గండె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయా గ్రామాల యువకులు, వివిధ శాఖల సిబ్బంది, పలు పార్టీల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫ్రీడమ్ రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత్‌కుమార్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్,సర్పంచ్‌లు, తోకల మంజుల నర్సింహారెడ్డి, రేవూరి సురేందర్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, ఇట్టబోయిన స్వామి, శంకేషి శోభ కమలాకర్, లింగంపెల్లి ఉమా రవీందర్, పాషం పోశాలు, కొర్ర మధు, ఎంపిటిసి మోర్తాల రాజు, ఆర్ఐ ఆనంద్‌కుమార్, పాల్గొన్నారు. అనంతరం ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో గురువారం సమాఖ్య అధ్యక్షురాలు తాళ్లపెల్లి సాంబలక్ష్మి జాతీయ జెండాలను ప్రారంభించారు. అనంతరం రన్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపివో రాజ్‌కుమార్, సీసీ పద్మ, సుజాతలు పాల్గొన్నారు.

### నెక్కొండలో....

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టూకే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, యువత, పోలీస్‌సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలల్లో ఉత్సాహంగా పాల్గొన్న పలువురికి నెక్కొండ సిఐ హతిరాం ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం టూకే రన్ నిర్వహించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ సిబ్బందిచే మండల కార్యాలయం నుండి చెన్నారావుపేట వరకు జాతీయ జెండాలను చేబూని ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దయాకర్, గ్రామసర్పంచ్ కుండె మల్లయ్య, ఏపిఎం ఈశ్వరయ్య సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, సీసీలు కట్టయ్య, వెంకటేశ్వర్లు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపురంలో....

మండల కేంద్రంలో గురువారం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టూకే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు మాట్లాడుతూ ఆటలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. అనంతరం టూకే రన్ చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఎస్ఐ తిరుపతి, ఎంపిడివో సుమనవాణితో పాటు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలి



**నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**
వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు 18వ రోజు నిరవధిక సమ్మె కొనసాగించారు. ఇట్టి సమ్మెను ఉద్దేషించి వీఆర్‌ఏ జేఏసీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వీఆర్‌లకు తక్షణమే పే స్కేల్ జీవోను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా అర్హులైన వీఆర్‌ఏలకు ప్రమోషన్లు కల్పించాలని, ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ సమ్మెలో వీఆర్‌ఏలు కందికొండ అనిల్, నూనె, ఉపేందర్, ఆలకుంట సురేష్, విజయశంకర్, పెండ్యాల పురుషోత్తం, ఆరె శోభ, రమాదేవి, నాగదీప్తి, తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

వీఆర్‌ఏలకు పే స్కేలు అమలు చేసి ఆదుకోవాలని వీఆర్‌ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్‌ఏలు నిరవదిక సమ్మె గురువారం నాటికి 17 వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17 రోజుల నుండి నివదిక సమ్మె చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన వారికి పదోన్నతలు కల్పించాలన్నారు.చాలి చాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, గై నాగరాజు, సుద్దపల్లి, రాజు, పైడయ్య,మురళి, సదానందం, సారంగం, సుధాకర్‌లు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో...

వీఆర్‌ఏల సమ్మెకు వివిధ గ్రామాల సర ంచ్‌లు గురువారం సంఘీభావం తెలిపారు. న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ వీఆర్‌ఏలు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు లింగాపురం, అమీనాబాద్, లింగగిరి, శంకరంతండా గ్రామాల సర్పంచ్‌లు తప్పెట రమేష్, సిద్దెన రమేష్, మాదారపు భాస్కర్, భూక్య భద్రు, మహబూబ్‌సింగ్ రాథోడ్‌లు సంపూర్ణ మద్దతు తెలిపి దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు శీలం రాజు, గొల్లపల్లి రాజశేఖర్, చాగంటి శివకోటి, కోరె శోభారాణి, జన్ను స్రవంతి, రమేష్, శ్రీనివాస్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సూచనల మేరకు మందులు విక్రయించవచ్చు





**నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త**
నిషేదిత పురుగుల మందులుగా గుర్తించి గ్లైపోసెట్ , అమోనియం సల్ఫేట్ అనే గడ్డి మందును వ్యవసాయ శాఖ సూచనల మేరకు షాపు యజమానులు విక్రయించవచ్చని మండల వ్యవసాయాధికారి ఆర్. పరమేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుదవారం టాస్క్ ఫోర్సు పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో పురుగు మందుల షాపుల్లో జరిగిన దాడుల్లో నిషేదిత గ్లైపోసెట్, అమోనియం సల్ఫయిడ్ అనే గడ్డిమందును స్వాధీనం చేసుకున్న అధికారులు ఆ షాపు యజమానులపై కేసు నమోదు చేశారని ఈ నిషేదిత మందులపై గతంలో ప్రభుత్వం నిషేదించినప్పటికి ఇటీవల హైకోర్టు ఈ మందులను వ్యవసాయ శాఖ సూచనల మేరకు రైతులకు అమ్మవచ్చని షాపు యజమానులకు డిస్ట్రీబ్యూటర్లకు స్టే ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు రైతులు పచ్చిక బయల్లు, పీడుభూములు, తేయాకు తోటల్లో మాత్రమే ఈ గడ్డిమందును ఉపయోగించాలని అదేవిధంగా పంట చేల్లపై ఉపయోగించరాదని కోర్టు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

# రోడ్లు ధ్వంసం.. కేజివీల్స్ వీరవిహారం..

**-కేజివీల్స్ ట్రాక్టర్లు గ్రామాల్లో రవాణా**

**-పట్టించుకోని అధికారులు**

**-కట్టడిచేయాలని ప్రజలు విజ్ఞప్తి**

<u>తాడ్వాయి ప్రభాతవార్త :</u>

కేజివీల్స్ ట్రాక్టర్‌లను యజమానులు ఇండ్ల నుంచి దమ్ము చక్రాలతో రోడ్ల నుంచి పోలాలకు వెళ్తున్నారు. దీంతో రోడ్లపై గుంతలు పడుచున్నారని, గ్రామస్తులు నడవలేని విధంగా పాడవుతున్నయని తెలిపారు. కేజివీల్స్ యజమానులకు నడపవద్దని రోడ్లు పాడవుతున్నాయని తెలిసినప్పటికీ నిర్లక్షంగ వ్యవహరిస్తున్నారని, నడపటం బందు చేస్తలేరని తెలుపుతున్నారు. మండల అభివృద్ధి అధికారులు పోలీసు అధికారులు చర్యలు తీసుకుని



కేజివీల్స్ తొ ట్రాక్టర్లను నియంత్రించాలని కోరుతున్నరు. కాటాపురం, గంగారం, బీరెల్లి, తాడ్వాయి, నార్లపురం ఏరియాలో ఈ ట్రాక్టర్లు దమ్ము చక్రాలతో రోడ్లపై వెల్తున్నాయంటున్నారు. ఇలా వెల్లడంతో రోడ్లు పాడవుతున్నాయని చెప్పితే మమ్మల్నె తిడుతున్నారంటున్నారు. గ్రామాలలో మమ్మరంగవరినాట్లు వేస్తున్నారు వలన ట్రాక్టర్లు యదేచ్ఛగ తిరగడం జరుగుతుందంటున్నారు. మండల అభివృద్ధి అధికారులు ప్రతీ గ్రామంలోని సర్పంచులకు తెలిపుతు నియంత్రనచర్చలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ములుగు వార్త

## లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలి

**మత్స్య సహకార సంఘం చైర్మన్ సాద శంకర్**

<u>వెంకటాపూర్, ఆగష్టు 12, ప్రభాతవార్త :</u>



చట్టు ప్రక్కల గ్రామాలను కలుపుకొని లక్ష్మీదేవిపేట కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని మత్స్య సహకారం సంఘం చైర్మన్ సాద శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిభిరాన్ని గురువారం సందర్శించిన తన మద్ధతు తెలిపారు. లక్ష్మీదేవిపేట, నర్సింగాపూర్, పట్వారి పల్లె, బూర్గుపేట, చక్రవర్తి పల్లె గ్రామాలలో ఉన్న ముదిరాజు కులస్తులంతా మండలం ఏర్పాటుకు మద్ధతుగా నిలుసు్తన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు గట్టు కుమారస్వామి, తండ రమేష్, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, గట్టు శ్రీనివాస్, వీరగాని సాంబయ్యలతో పాటు ముదిరాజు కులస్థులు పాల్గొన్నారు.

## 16వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**మల్లంపల్లిని మండలంగా ప్రకటించాలి**

**బతుకమ్మ కమిటీ అధ్యక్షులు సుధాకర్**

<u>ములుగు, ఆగష్టు 12, ప్రభాతవార్త :</u>




మల్లంపల్లి కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేయాలని బ్రతుకమ్మ కమిటీ అధ్యక్షులు షాపూర్ సుధాకర్ అన్నారు. 16 రోజులుగా మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున ్న రిలే నిరాహార దీక్షా శిభిరాన్ని ఆయన సందిర్శించి తమ మద్ధతు తెలిపారు. బ్రతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ మల్లంపల్లిని మండలంగా చేస్తానని చెప్పి మూడేళ్లు గడిచిందని, మాట నిలబెట్టుకోక పోవడం దారుణమని అన్నారు. మండల సాధన సమితి నాయకులు గోల్కొండ రవి మాట్లాడుతూ మల్లంపల్లి మండలం అంశంపై ఓట్లు అడుక్కున్న స్థానిక ప్రజాప్రతినిధులు మండలం మరిచారని, మండలం ఏర్పాటుకు మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు రాజు, అజయ్ లు మాట్లాడుతూ సాధన సమితి ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచిందని ప్రజాప్రతినిధులు మాత్రం రేపు మాపు అంటూ దాటేయడం చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు గడువు ఇవ్వడం జరిగిందని ఆ తరువాత ఊరుకునేది లేదని వారు పేర్కొన్నారు. మండలం అనేది 30 వేల ప్రజల చిరకాల కోరికని, ప్రజాప్రతినిధులు కోరిన విధంగా సమయం ఇచ్చామని ఆ తరువాత వాళ్ల ఇండ్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, బాబు, అనిల్ రెడ్డి, చంద రాము, రాజు, అజయ్, సంపత్, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## కన్నాయిగూడంలో పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్

<u>కన్నాయిగూడెం, ఆగష్టు 12, ప్రభాతవార్త :</u>



స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ప్రజలో భక్తి భావన నిలుపాలని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో గురువారం కన్నాయిగూడెంలో 2 కె రన్ నిర్వహించారు. ఈ 2 కె రన్ లక్ష్మీపురం నుండి తుపాకులగూడెం వరకు పరుగెత్తారు. ఈ 2కె రన్ కార్యక్రమంలో డిపిఓ వెంకయ్య, తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీఓ అబ్బూరి ఫణిచంద్ర, ఆర్.ఐ గణేష్, ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్ వేణు, లక్ష్మీపురం సర్పంచ్ ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

## ములుగులో ఉత్సాహంగా ఫ్రీడం రన్

**జాతీయ జెండాలతో పాల్గొన్న కలెక్టర్**

<u>ములుగు, ఆగష్టు 12, ప్రభాతవార్త :</u>

75వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వజ్రోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఏఎసీ ్ప సుధీర్ ఆర్ కేకాన్ ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ఫ్రీడం రన్ నిర్వహించారు. ములుగు ఏరియా ఆసుపత్రి సెంటర్ నుండి గట్టమ్మ హరిత హోటల్ వరకు ఉత్సాహంగా ఫ్రీడం రన్‌లో పరుగెత్తారు, ఫ్రీడం రన్ కార్యక్రమంలో పోలీసు శాఖ సీఆర్పీఎఫ్ స్పెషల్ పార్టీ సిబ్బంది, విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఫ్రీడం రన్ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వై. వి గణేష్, డీఆర్వో రమాదేవి, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, డీఈఓ జి. పాణిని, డివైఓ వెంకటరమణా చారి, డిడబ్ల్యూఓ ప్రేమలత, తహసీల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి, ఎస్సై ఓంకార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బామ్ సేఫ్, మూలనివాసి పోస్టర్ ఆవిష్కరణ

**బహుజనులు అన్ని రంగాల్లో ఎదగాలి**

**మూల నివాసి సంఘ్ నాయకులు శ్రీనివాస్**

**ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్**

<u>ములుగు, ఆగష్టు 12, ప్రభాతవార్త :</u>



బహుజన సమాజానికి చెందిన యువత, మహిళలు, పూలే సహార అంబేద్కర్ పేరియర్ భావజాలం ఆధారంగా మూల నివాసి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని బలపరిచేందుకు 9వ రాష్ట్ర మహసభలు ఉపయోగపడతాయని సంఘం రా ష్ట్ర కార్యాలయం ఇంచార్జీ జూమ్ ది శ్రీనివాస్, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బామ్ సేఫ్, ములనివాసి సంఘ్ 9వ రాష్ట్ర మహసభల వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులు రాజ్యాధికారం రావాలంటే అందరు ఐక్యతతో ఉద్యమించాలని తెలిపారు. ఆగస్టు 14వ తేదీన హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగే మహాసభలకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు భారత్ ముక్తి మోర్చా జాతీయ ప్రధానకార్యదర్శి ప్రేమ్ కుమార్ హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతిరి క్రాంతి కుమార్, భూపాలపల్లి జిల్లా నాయకులు కేతిరి రమేష్, ప్రజా సంఘాల నాయకులు రాజయ్య, శ్రీను, ప్రవీణ్, సాంబయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**మద్ధతు తెలిపిన ముజాల భిక్షపతి గౌడ్**

<u>వెంకటాపూర్, ఆగష్టు 12, ప్రభాతవార్త :</u>

మండలంలోని పాపయ్యపల్లె గ్రామానికి చెందిన దళిత గిరిజనులు వరద బాధితులకు సహాయం అందించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు నష్టపరిహారం అందించడంలో అవకతవకలు జరిగాయని, ఇంత వరకు గ్రామ పంచాయతీ బోర్డుపై వరద బాధితుల లిస్టు పెట్టలేదని అన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్ కూడా అసలైన బాధితులను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. అనర్హుల జాబితాను రద్దు చేసి అర్హులకు న్యాయం చేయాలని లేనట్లయితే కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సతీష్, సరేష్, ఒరుగంటి నవీన్, దేవెందర్, ప్రేమ్ సింగ్, గోపాల్, సురేష్, నరేష్, రాజేందర్, ప్రవీణ్, చింటూ తదితరులు పాల్గొని తహసీల్దారుకు వినతి పత్రం ఇచ్చారు.

## స్వాతంత్ర్య స్పూర్తితో యువత ముందుకు వెళ్ళాలి

**ఎస్ఐ తాహెర్‌బాబా**

<u>మంగపేట ఆగస్టు11, ప్రభాతవార్త</u>



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు వజ్రోత్సవాల్లో బాగంగా మంగపేట మండలంలోని యువజన సంఘాకు, మండల ప్రజలకు, నాయకులకు మంగపేట ఎస్ఐ తాహెర్‌బాబా కమలాపురం నుండి మంగపేట వరకు 2కె రన్‌ను జెండా ఊపి ప్రారంబించారు.దేశం మొత్త ం స్వాతంత్ర్య వజ్రోత్సవాలను వైభవంగా జరుపుకుంటున్నారని, మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వారిని మరో సారి గుర్తు చేసుకునే అవకాశం వచ్చిందని ఎస్ఐ అన్నారు. అందులో బాగంగానే 2కె రన్‌ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగు జాడల్లో నడవాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ఎన్నారై సుశ్మితారెడ్డి ఔదార్యం

**విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి**

**విద్యార్థులు దృఢ సంకల్పంతో చదవాలి**

**వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్**

**దిశ ఫౌండేషన్ ప్రతినిధి కందాల రామయ్య**

<u>వెంకటాపూర్, ఆగష్టు 12, ప్రభాతవార్త :</u>

వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత ్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దిశా ఫౌండేషన్ జక్కిరెడ్డి సుష్మతా రెడ్డి ఎన్నారై అమెరికా ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు గురువారం పంపిణి చేశారు. ఫౌండేషన్ ప్రతినిధి గణిత పాఠ్యపుస్తక రచయిత కందాల రామయ్య, సర్పంచ్ మేడబోయిన అశోక్‌ల చేతుల మీదుగా నోటు పుస్తకాలు విద్యార్థులకు అందజేశారు. నిరుపేద విద్యార్తులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో 200 మంది విద్యార్థులకు రూ.30 వేల విలువ చేసే నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధతతో చదివి మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని తెలిపారు. ఎస్ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాఖీ పౌర్ణమి

## - అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ప్రతి ఏటా వచ్చే రక్షాబంధన్ అన్నాచెల్లెల, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇలాంటి సందర్భంలో మెట్టినింటి నుండి అక్కాచెల్లెలు ఎక్కడున్నా సరే రాఖీ పౌర్ణమి రోజున పుట్టింటికి వెళ్లి తోడబుట్టిన అన్నాతమ్ములకు రాఖీ కట్టి వారి ప్రేమానురాగాలను పంచుకుంటారు. ఇలాంటి సంప్రదాయం అనేక సంవత్సరాల నుండి కొనసాగుతూ వస్తుంది. అక్కాచెల్లెలు రాఖీ పౌర్ణమి వస్తుందంటే వారం రోజుల ముందు పుట్టింటికి వెళ్లాలని ఆనందంతో ఉంటూ రాఖీపౌర్ణమి రోజున ఎన్ని పనులున్నా పక్కన పెట్టి అన్నాతమ్ములకు రాఖీలు





కడతారు. అయితే రాకీ కట్టడం వలన సంవత్సరం పొడవునా అన్నాతమ్ములకు ఎంతో బలాన్ని ఇవ్వడమే కాకుండా ఆయురారోగ్యాలతో ఉండాలనే భావనతో అక్కాచెల్లెలు అన్నాతమ్ములకు రాఖీలు కడతారు. ఈ క్రమంలోనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు గ్రామీణ తండాలలో ఎక్కడ చూసినా ఆడపడుచులతో పలు దుకాణాల వద్ద రాఖీలు కొనుగోలు చేస్తూ సందడిగా ఉంది. ఏ దుకాణం వద్ద చూసినా రాఖీ పూలను కొనుగోలు చేసే మహిళలే అధిక సంఖ్యలో ఉన్నారు. దానిలో భాగంగానే మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు క్యాంపు కార్యాలయంలో మహిళలు రాఖీలు కట్టి సోదరి భావాన్ని పెంపొందించుకున్నారు. అలాగే వివిధ ప్రాంతాలలో చిన్నారులు వారివారి ఇంటికి వెళ్లి అన్నాతమ్ములకు రాఖీలు కట్టి రక్తబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారులపై ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ డిపో అధికారులు కూడా రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణీకులకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ క్రమంలోనే మహిళలు తమతమ తోబుట్టువుల వద్దకు వెళ్లి అన్నాతమ్ములకు రాఖీలు కట్టి ఆనందారోగ్యములతో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పోరాట స్ఫూర్తిని నింపేందుకే ఫ్రీడం రన్



**భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపటం కోసం స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు జరుపుకుంటున్నామని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2022 నాటికి 75 ఏళ్లు పూర్వయిన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో ఫ్రీడం 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ సురేందర్‌రెడ్డి, పలు శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. జాతీయ జండాను పట్టుకొని రన్ నిర్వహించారు. వందల మంది పాల్గోన్న ఈ రన్ అంబేద్కర్ స్టేడియం నుండి ప్రధాన రహాదారుల గుండా తిరిగి స్టేడియం చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్దించటానికి ఎంతో మంది త్యాగాలు చేయటం జరిగిందని, వారి ఆశయ సాధన కోసం మనమంతా ముందుకు సాగాలన్నారు. నిరంతరం సాగించిన పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఆ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు స్వాతంత్ర్య వజ్రోత్సవాలను నిర్వహించుకోవటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, డిపిఒ ఆశాలత, సీఈఓ శోభారాణి, పిడి సంపత్‌రావు, సిపిఓ సామ్యూల్, హార్టికల్చర్ అధికారి అక్బర్, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీలు రాములు, కిషోర్‌కుమార్, సీఐ రాజిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ పాల్గోన్నారు.

# ఫ్రీడమ్ రన్‌కు నీరాజనం పట్టిన పురజనులు






**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని నాల్గవ రోజు జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు కొనసాగిన ఫ్రీడం రన్‌కు పట్టణ ప్రజలు, అధికారులు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళలు, యువత జాతీయ పతాకాలతో మదినిండా జాతీయ సమైక్యతను నింపుకుని జైజై మాత.. భారత్‌మాత.. అంటూ జాతీయ పతాకాలను చేతపుచ్చుకుని ఎగురవేస్తూ జై జవాన్.. జై కిసాన్.. అంటూ నినాదాలతో ఫ్రీడంరన్‌లో పాల్గొనడంతో పట్టణం మారుమోగింది. పట్టణంలోని వీధులన్నీ పోలీసు అధికారులు తమ ఆధీనంలోకి తీసుకుని ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. పట్టణమంతా పరిశుభ్రంగా తీర్చిదిద్ది రన్‌కు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. జాతీయ సమైక్యత స్ఫూర్తినిస్తున్న కార్యక్రమానికి రైల్వేస్టేషన్ వద్ద జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డీసీపీ సీతారాం, మున్సిపల్ చైర్మన్ పోకల జమున అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఫ్రీడం రన్‌ను ప్రారంభించారు. కలెక్టర్‌తోపాటు పలువురు ప్రముఖులు, అధికారులు రన్‌లో పాల్గొనిప్రతీ ఒక్కరిలో జాతీయ సమైక్యత స్ఫూర్తిని రగిలించారు. ఈ ఫ్రీడమ్ రన్‌లో జడ్పీసీఈవో విజయలక్ష్మీ, ఆర్డీవో సిహెచ్.మధుమోహన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా చేపట్టాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడులకు ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలన్నారు. ప్రతీశాఖ నుంచి ముగ్గురు ఉద్యోగస్తులను ప్రశంసాపత్రాలు అందచేసేందుకు పేర్లు అందచేయాలన్నారు. స్వాతంత్ర సమరయోధులను సన్మానించుకునేందుకు వేడుకలకు ఆహ్వానించాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9.45గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్నందున సిబ్బంది అందరు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. అనంతరం స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఉదయం 10.30గంటలకు జాతీయ పతాకం ఎగురవేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రగతిపై ప్రసంగం ఉంటుందని అనంతరం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. 8సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.ఆస్తులు పంపిణీ కార్యక్రమంపై సమీక్షిస్తూ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ, జిల్లా చేనేత జౌళీశాఖ, ఎక్సైజ్ శాఖ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ సీఈవో విజయలక్ష్మి,డీఆర్‌డిఎ పీడీ రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే పెద్ది

**ఖానాపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో చైతన్యమండల సమాఖ్య వార్షిక మహాసభల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి మంజూరి చేసిన నూతన మహిళా సమాఖ్య భవనాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. అనంతరం





గతంలో జరిగిన మహిళా క్రీడోత్సవాల్లో మండల కేంద్రంలో నిర్వహించిన మహిళా ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే బహుమతులు అందించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకొని అజాద్‌కా అమృత్ ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటారు. నియోజకవర్గ ప్రజలందరికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎం చైర్మన్ రామస్వామి, ఎంపిపి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీను, ఎంపిడివో సుమన వాణి, ఏపిఎం సుధాకర్‌లతో పాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లులతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయాలి : జిల్లా విద్యాధికారి వాసంతి



**నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త** మన ఊరు మనబడి మొదటి విడుత కార్యక్రమంలో ఎన్నికైన పాఠశాలల్లో జరుగుతున్న పనుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి వాసంతి ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో గురువారం ఎంపిపి ఉద్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాల పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాధికారి మాట్లాడుతూ ఇంగ్లీషుమీడియం పాఠశాలల్లో అమలు చేయుట విద్యార్థుల హాజరుశాతాన్ని నమోదు చేయటు, అడ్మిషన్లు పెంచుకోవడం లాంటి అంశాలపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు విద్యా కమిటీ చైర్మన్లకు ఆమె సూచనలు చేశారు. ఇటీవల శిక్షణ తీసుకున్న ఎస్‌జీటి ఉపాధ్యాయుటు ఈ నెల 17 నుండి అన్ని పాఠశాలల్లో శిక్షణకు సంబంధించిన అంశాలను ప్రారంభించాలని ఆమె పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రాంగణాలలో హరితహారం కార్యక్రమం కొనసాగించి స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, ఎంపిడివో విజయ్‌కుమార్, డీసీఈబీ సెక్రటరి కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ఎస్ఎంసి చైర్మన్లు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఫ్రీడం రన్

## పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, నగరమేయర్

## జాతీయ స్ఫూర్తిని రగిలించేలా కార్యక్రమాల్లో పాల్గొనండి

**పోచమ్మమైదాన్, ఆగష్టు 11, ప్రభాతవార్త**
జాతీయ స్ఫూర్తిని రగిలించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్వాతంత్ర్య వ్రజోత్సవాల్లో కార్యక్రమల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ఓ సిటీ వరకు ఏర్పాటు చేసిన ఫ్రీడమ్‌రన్ కార్యక్రమాన్ని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపి కమీషనర్ పి.ప్రావీణ్య కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ దేశ భక్తిని పెంపొందించి రాబోయే తరాలకు త్యాగమూర్తుల త్యాగాలను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 8 నుంచి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, అనంతరం ఫ్రీడం రన్ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన విజేతలకు సంయుక్తంగా మెడల్స్ ప్రశంసా ప త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహానగరపాలక డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, ఏసీపీ కలకోటగిరికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోడిమాల శ్రీనివాసరావు, కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్, నరేష్ కుమార్ జోషి, కావటి కవిత రాజు యాదవ్, ఆకుతోట రామతేజస్వినీ శిరీష్, ప్రభుత్వ ఉన్నతాధికారులు, అధికారులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# యువతలో దేశభక్తి పెంపొందాలి

## యువతతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యం

## 75వ వజ్రోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోడిమాల శ్రీనివాసరావు



**వరంగల్, ఆగష్టు 11, ప్రభాతవార్త**
యువతలో దేశ భక్తి ఉన్నప్పుడే అన్ని రంగాల్లో దేశ సమగ్రాభివృద్ధికి సాధ్యం అవుతుందని వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోడిమాల శ్రీనివాసరావు అన్నారు. నగరంలో జరుగుతున్న 75 వసంతాల వజ్రోత్సవాల్లో ఆయన ఆధ్వరనయంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ తనదైన బాణిలిలో దేశ భక్తిని చాటుతున్నారు. ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ జెండాను ప్రతి భారతీయుడు గౌరవించాలని వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటిపై మూడురోజుల పాటు జాతీయ జెండా ఎగరవేసి దేశ ఐక్యతను చాటాలన్నారు. ప్రతి భారతీయ పౌరుడు గర్వంగా జాతీయ జెండా విషయంలో అత్యంత గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా చట్ట ప్రకారం జెండాలోని కాషాయవర్ణం పైకి వచ్చేలా జెండాకు సమానంగా ఎత్తులో గాని ఏ విధమైన ఇతర జెండాలు ఉండకుండా జాగ్రత్త వహించాలని జాతీయ జెండా మీద ఏ విధమైన వ్రాతలు సంతకాలు ఉండకుండా చేసుకోవాలన్నారు. జెండాను ఇష్టం వచ్చినట్లు మలవడం నలపటం చేయకుడా జెండాను ఎప్పుడూ నిలువుగానే ఎగరవేయాలని అడ్డదిడ్డంగా కర్రలకు విద్యాత్ స్థంబాలకు కట్టకూడదని ఉద్దేశపూర్వకంగా జెండాను అగౌరవ పర్చడం చట్ట ప్రకారం నేరమన్నారు. నగర పౌరులంతా ఈ విషయాలను గుర్తుపెట్టుకొని ఈ జెండా పండుగను బాధ్యతతో, సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కోమాకుల జయజ్ఞ, నిఖిల్, సురేష్, సూర్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకతీతంగా రక్షా బంధన్

## నాకు మీరు రక్ష.. మీకు నేను రక్షా

## మనమంతా ఈ దేశానికి ధర్మానికి రక్ష

## ఏనుగుల రాకేష్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి



**మట్టేవాడ, ఆగష్టు 11, ప్రభాతవార్త**
కులమతాలకు అతీతంగా రక్షా బంధన్ సందర్భంగా నాకు రాఖీ కట్టి ప్రేమతో ఆశీర్వధించిన మైనార్టీ హిందూ సోదరీమణులకు బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు. గురువారం రామన్నపేట 11వ డివిజన్‌లో రాఖీ ఉత్సవ అనంతరం అక్కాచెల్లెలందరికీ చీరల పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తోబుట్టువులు లేని నాకు మీ ప్రేమానురాగాలు ఆప్యాయతలు నన్ను కట్టిపడేశాయని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మనసావాచా మీ అందరికీ అన్నలా అండగా ఉంటానని ఈ రక్షా బందన్ బంధానికి కులమతాలు అడ్డుకాదని నిరూపించాయన్నారు. ప్రధానీ మోడీకి పాకిస్తాన్ నుంచి ఒక ఆడపడుచు ప్రతి ఏడూ రాఖీ కడుతుందని, ఖండాతరాలు దాటిన బంధాలు ఎన్నో రక్షాబంధన్ రోజు నిరూపించబడ్డాయని అన్నారు. శ్రావణ మాసంలో పౌర్ణమీ రోజున జరుపుకునే ఈ రక్షా బందన్‌కు కులమత బేధాలు లేవని ఎన్నో సంఘటనలు ప్రతీ ఏడు నిరూపిస్తూనే ఉన్నాయని కేవలం అక్కాచెల్లెళ్ళు అన్నదమ్ములే తోబుట్టువలే కాక ప్రతీ ఒక్కరూ ఈ పండగ జరుపుకుంటారని తెలిపారు. రక్షా బంధన్ అనే పదంలోనే దాని పరమార్థం దాగి ఉందని అన్నారు. నాకు నువ్వు రక్ష నీకు నేను రక్షా మనమంతా ఈ దేశానికి రక్ష అన్నది మాకు చిన్నప్పటి నుంచి సంఘ్ శాఖలో నేర్పిన విధానం అని ఈ సందర్భంగా వివరించారు.

# బెటాలియన్‌లో ఫ్రీడమ్ రన్ కార్యక్రమం

**మామునూర్, ఆగష్టు 11, ప్రభాతవార్త**
వరంగల్ మామునూర్ 4వ, 5వ బెటాలియన్ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం డీజీపీ, అడిషనల్ డీజీపీ టీఎస్ఎస్పీ బెటాలియన్ అనుమతితో 4వ, 5వ పటాలము నందు ఫ్రీడమ్ రన్ 3కిలోమీటర్ల కమాండెంట్‌లు డి. శివ ప్రసాద్ రెడ్డి, పీజేపిసి చటర్జీలు మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 5వ బెటాలియన్ కమాండెంట్ చటర్జీ మాట్లాడుతూ వజ్రోత్సవాల్లో భాగంగా పోలీసులను భాగస్వామ్యం చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు,డీసీపీ అడిషనల్ డీజీపీలకు కృతజ్ఞతలుతెలిపారు. వజ్రోత్సవాల్లో ఫ్రీడం రన్‌లో భాగంగా దాదాపు 400 మంది పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్‌రెడ్డి, వేణుగోపాల రెడ్డి, రాంబాబు, 5వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌లు రమణ సోమని, శ్రీనివాస్‌రావు, ఆర్ఐలు, ఎస్సైలు, అసోసియేషన్ సభ్యులు 4వ, 5వ బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# ఇంటింటికీ జాతీయ జెండా పంపిణీ



**మట్టేవాడ, ఆగష్టు 11, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సగర్వంగా నిర్వహిస్తున్న స్వతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేనినరేందర్ ఆదేశాల మేరకు 24వ డివిజన్‌లో ఇంటింటికీ జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, స్తానిక కార్పోరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్ ఎస్ఎస్ఎస్, ఏఈ సతీష్, సీఓ, ఆర్‌పీలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, జీడబ్ల్యూఎంసీ జవాన్లు, డివిజన్ టీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని వాడ వాడ తిరుగుతూ ఇంటింటికి జెండా పంపిణీ చేయడం జరిగింది.

# గ్రామాల్లో ఫ్రీడం రన్ కార్యక్రమాలు



**నడికూడ,ప్రభాతవార్త:**
భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా నడికూడ మండలంలోని గ్రామాల్లో ఫ్రీడం రన్ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్‌ల ఆద్వర్యంలో మూడు కిలోమీటర్లు ఫ్రీడంరన్ నిర్వహించారు.పలు గ్రామాల్లో వజ్రోత్సవాల ప్రాముఖ్యతను ఆకర్షించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామ సర ్పంచ్‌లు పాలకవర్గం పాఠశాల విద్యార్థులు ఉపాద్యాయులు,గ్రామ అధికారులు గ్రామ యువత నాయకులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో జాతీయ జెండాలతో ప్రదక్షణ

**ఐనవోలు,ఆగస్టు10,ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయం ఆవరణంలో అర్చక సిబ్బంది,ఆలయ సిబ్బంది జాతీయ జెండాలతో ప్రదక్షిణ చేశారు.దేశానికి స్వతంత్రం సిద్దించి75 వసంతాలు పూరైన సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయ ఆవరణంలో జాతీయ జెండాలతో నగర సంకీర్తనతో పాటు ప్రదక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు అద్దంకి కిరణ ్,మధుకర్,నారాయణరావు,తిరుమలేశ,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకుడు శ్రీనివాస్,ఐనవోలు మధుకర్‌శర్మ,అర్చకులు మధు శర్మ,భానుప్రసాద్,శ్రీనివాస్,వేద పండితులు పురుషోత్తమ శర్మ,విక్రాంత్,వినాయక్ జోషి తదితరులు పాల్గొన్నారు.






## పేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి కృషి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు11, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సుగుణాకర్‌రాజు అన్నారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ క్లస్టర్ ఆస్ప త్రిని గురువారం డీసీహెచ్‌ఎస్ సుగుణాకర్‌రాజు, డీఎంహెచ్‌వో డాక్టర్ మహేందర్ తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆస్ప త్రిలోని ఫార్మసీ విభాగం ల్యాబొరేటరీ, ఫీమేల్, మేల్ వార్డులను పరిశీలించారు. రోగులకు కల్పించే సౌకర్యాలపై ఆరా తీశారు. స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ఆస్పత్రిలో చేపట్టవలసిన పనులపై సమీక్షించాడు. అనంతరం సుగుణాకర్‌రాజు మాట్లాడుతూ స్థానిక క్లస్టర్ ఆస్ప త్రిలోగల రోగులుక వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల ప్రకారం మెనూ ప్రకారం భోజనవసతి అందచేయడం జరుగుతుందన్నారు. ఈనెల 17న నియోజకవర్గ స్థాయిలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో క్లస్టర్ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించబోతున్నామని తెలిపారు. 19న రోగులకు ప్రత్యేక భోజనం, స్వీట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిపూ్యటీ డీఎంహెచ్‌వో సుధీర్‌కుమార్, మెడికల్ ఆఫీసర్లు రవిరాథోడ్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్‌ప్రసన్న కృష్ణ, సిహెచ్‌వో సాంబయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ అక్షరాస్యతను అలవర్చుకోవాలి



**జనగామ, ఆగస్టు11, ప్రభాతవార్త:**
పీఎం గ్రామీణ డిజిటల్ సాక్షరత పట్ల గ్రామీణప్రాంతాల్లోని 14నుంచి 60ఏళ్ల వయసు కలిగిన వారంత అవగాహన కలిగిఉండి డిజిటల్ అక్షరాస్యతను ప్రతీ ఒక్కరు అలవర్చుకోవాలని మరిగడి గ్రామ సర్పంచ్ కోరారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మీసేవ, సీఎస్‌సీ కేంద్రాల ప్రతినిధులు స్వయంగా గ్రామాలకొచ్చి డిజిటలైజేషన్ శిక్షణ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీసేవ, సీఎస్సీ కేంద్రాల ప్రతినిధులు సర్పంచ్ ఇట్టబోయిన రజిత, పంచాయతీ సెక్రటరీ మహేందర్, కురాకుల నాగరాజు, పుట్టభిక్షపతి, యార మల్లేశ్, చల్లోజు ఆంజనేయులు పాల్గొన్నారు.

## మృతుడికుటుంబానికి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, ఆగస్టు11, ప్రభాతవార్త:**
మండలంలోని కొడ్వటూరు గ్రామంలో దేవరాయ మల్లయ్య మరణించగా అతని దహనసంస్కారాల నిమిత్తం రూ.7500 ఆర్థికసాయంను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి అతడికుమారుడికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంగం నారాయణరెడ్డి, గంగం దయాకర్‌రెడ్డి, గంగం భాస్కర్‌రెడ్డి, నీల శ్రీనివాస్, చెట్టె రాములు, చెట్టె సిద్దయ్య, రాజేందర్, గంగం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి



## ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు11, ప్రభాతవార్త:**
స్వాతంత్ర వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏసీపీ డి.రఘుచందర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీడంరన్ 2కె రన్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ అహింసా మార్గంలో ఉప్పుసత్యాగ్రహం, దండిసత్యాగ్రహం చేయడంతోపాటు జైలుజీవితం గడిపారని పేర్కొన్నారు. ఆయన త్యాగాన్ని మరువరాదని, ప్రతీ ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తాటికొండ సురేష్‌కుమార్, తహసీల్దార్‌పూల్‌సింగ్ చౌహాన్, వివిధ శాఖల అధికారులు, టీఆర్‌ఎస్‌నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు..:**

**పాలకుర్తి..:**
వజ్రోత్సవాలలో భాగంగా మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నిర్వహించిన 2కె రన్ ప్రోగ్రాం పాలకుర్తి చౌరస్తా నుంచి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆర్చిగేటు వరకు విజయవంతంగా నిర్వహించారు. 2కెరన్ ఫ్రీడం రన్ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో అశోక్‌కుమార్, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కో-ఆప్షన్‌సభ్యులు మదార్, సీఐ వి.చేరాలు, ఎస్‌ఐ టి.శ్రీకాంత్, సర్పంచ్ వి.యాకాంతరావు, మండల తెరాసపార్టీ అధ్యక్షులు నవీన్‌కుమార్ పోలీస్‌సిబ్బంది, మహాత్మా హెల్పింగ్‌హ్యాండ్ సభ్యులు, యువత, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**లింగాలఘణపురంలో ఉత్సాహంగా ఫ్రీడమ్‌రన్..:**

**లింగాలఘణపురం:**
75ఏళ్ల స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రంలో వజ్రోత్సవాలు అట్టహాసంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రఘుపతి, పోలీసు సిబ్బంది, తెరాస మండలపార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దూసరి గణపతి, స్టేషన్‌ఘన్‌పూర్‌నియోజకవర్గ వర్క్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, వివిధ గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు, యువకులు, అధికారులు విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు.

**మురిసిన మువ్వన్నెల జాతీయ జెండా..:**

**రఘునాథపల్లి..:**
వజ్రోత్సవ సంబరాల సందర్భంగా మండలకేంద్రంలో గురువారం ఉదయం 7గంటలకు ఫ్రీడమరన్ కార్యక్రమాన్ని ఎస్‌ఐ నీరోజు వీరేందర్, తహసీల్దార్ మహ్మద్ అన్వర్ స యుక్త ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ హాషీం, మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఎంపీపీ మేకల వరలక్ష్మీ, జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, ఎంపీటీసీ పేర్నె ఉష రవి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడుకోళ్ల రవిగౌడ్, మండల ఎస్సీ సెల్ చైర్మన్ కడారి చిన్ననాగేష్, తెరాస పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్, కార్యదర్శి ముసిపట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సాహంగా పాల్గొన్న యువత, అధికారులు**

**జఫర్‌గడ్..:**
జఫర్‌గడ్ మండలకేంద్రంలోని స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఫ్రీడం రన్‌లో జఫర్‌గడ్ మండల యువత, మండల అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎస్‌ఐ బి.మాధవ్‌గౌడ్, మండల వ్యవసాయశాఖ అధికారి దీప్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, యువత పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లోసర్పంచ్‌లు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు.








**దేవరుప్పులలో..:**
స్వతంత్ర దినోత్సవ వారోత్సవాలను మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుంచి దేవరుప్పుల చౌరస్తా వరకుఫ్రీడం రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎస్‌ఐ రమేష్‌నాయక్, తెరాస మండల అధ్యక్షుడు తీగల దయాకర్, తెరాస నాయకులు పల్లాసుందర్‌రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న జడ్పీచైర్మన్



**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త:**
స్టేషన్‌ఘన్‌పూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి జనగామ జిల్లా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం జడ్పీచైర్మన్ తన అధికారిక పర్యటనలు ముగించుకుని జనగామ నుంచి హన్మకొండకు వెళ్లుతుండగా స్టేషన్‌ఘునఘూర్ మండలకేంద్రంలోని ఇంద్రనగర్ వద్ద ఇద్దరు యువకులు రోడ్డుప్రమాదంలో గాయాలపాలు కావడంతో గమనించిన వెంటనే తన వాహనాన్ని నిలిపి ప్రమాదం గల కారణాలు తెలుసుకుని గాయపడిన వారిని స్థానికుల ద్వారా 108కిఫోన్ చేయగా తాను దగ్గరుండి ఆస్పత్రికి తరలించారు. ఈసందర్భంగా వారికి మెరుగైన వైద్యచికిత్స అందించాలని డాక్టర్లను చైర్మన్ కోరారు.

## దాతల సహకారం మరువలేనిది

### ఎమ్మెల్యే రాజయ్య



**జఫర్‌గడ్, ఆగస్టు11, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలోదాతల సహకారం ఎన్నడూ మరువలేనిదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని తమ్మడపల్లి(ఐ) గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తోటవారి పల్లె యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీ.శే.తోట లచ్చమ్మ మెమోరియల్ విద్యాఫౌండేషన్ వారి సౌజన్యంతో ఎన్నారై తోట రవీందర్ సహకారంతో గాదెపాక అనిల్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాగ్స్, టై,బెల్టులు, ప్లేట్స్, గ్లాసులు, నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

**పాలకుర్తి, ఆగస్టు11, ప్రభాతవార్త:**
గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ నల్లనాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. విస్నూర్ ఎంపీటీసీ మాటూరి యాకయ్య మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని, విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని సభ దృష్టికి తెచ్చారు. దర్దేపల్లి సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్ మాట్లాడుతూ దర్దేపల్లి గ్రామం పశువైద్య శాలను చెన్నూరు క్లస్టర్ పరిధిలో ఉండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పాలకుర్తి పశువైద్యశాలకు మార్చాలని సభ దృష్టికి తెచ్చారు. ఈసందర్భంగా ఎంపీపీ నల్లనాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వి.అశోక్‌కుమార్, తహసీల్దార్ పాల్‌సింగ్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటాలి..

## ఫ్రీడం రన్‌లో కొయ్యూర్ ఎస్ఐ సత్యనారాయణ



మల్హర్‌రావు, ఆగస్టు 11, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటాలని కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ పేర్కొన్నారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్స వ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని తాడిచర్లలో గురువారం ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ నరసింహమూర్తిలతో కలిసి ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. హనుమాన్ సెంటర్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు టూకె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, ఇందారపు చంద్రయ్య, వార్డు సభ్యులు బండి స్వామి, పంచాయతీ కార్యదర్శి శంకర్, కళశాల అధ్యాపకులు దుప్పటి ప్రవీణ్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, స్వరూప రాణి, నరేష్, జయపాల్, యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాముత్తారంలో టుకె ఫ్రీడమ్ రన్



మహాముత్తారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలో గురువారం 75వ స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా టుకె ఫ్రీడమ్ రన్‌ను నిర్వహించారు. మమముత్తారం గ్రామ పరిధిలోని మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ నుండి రెండు కిలోమీటర్లు రన్నింగ్‌ను ఏర్పాటు చేశారు. రన్నింగ్‌లో మొదటి విజేతగా జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి వై.శ్రీశైలం, రెండవ విజేతగా పోలారం గ్రామానికి చెందిన యూత్ కె.రాహూల్, మూడవ విజేతగా ఏ.చందులు గెలెపొందినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ జె.రమేష్, సర్పంచ్ మండల లత రెడ్డి, జెడ్పీటీసీ ఎల్.శారధ, ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి, ఉప్పంచ్ మధూకర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మండల రాజిరెడ్డి, పోలీస్, సిఆర్పిఎఫ్ సిబ్బంది, ఆయా గ్రామాల యూత్ సభ్యులుతు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాపౌట్స్‌కి ఓపెన్ స్కూల్ వరం లాంటిది

## ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ శంకర్‌రావు



కాటారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

సార్వత్రిక విద్య ఓపెన్ స్కూల్ ఎంతో సులభమైనదని, డ్రాపౌట్స్ కి వరం లాంటిదని ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీరాముల శంకర్ రావు అన్నారు. కాటారం మండలకేంద్రంలోని వివేకానంద విద్యాసంస్థలో గురువారం వారు పాల్గొన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహన నిర్వహించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్‌ను పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ఈనెల చివరి వరకు గడువు ఉందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వలుస వందన, ఉపాధ్యాయులు ఆయేషా, సుమలత, ఆసియా, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిభా వసతి గృహ సమస్యలు పరిష్కరించాలి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్



మల్హర్‌రావు, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలంలోని కస్తూరిభా గాంధీ వసతి గృహంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పోరుయాత్రలో భాగంగా గురువారం కస్తూరిభా గాంధీ వసతి గృహన్ని సదంర్శించారు. విద్యార్థుల వసతుల కల్పనకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు, స్మరన్, పవన్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌కో సంస్థ ఆధ్వర్యంలో స్టడీ లైట్ల పంపిణీ



మహాముత్తారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

రెడ్ కో సంస్థ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గురువారం ఎల్ఈడీ స్టడీ లైట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఛైర్మన్ రవీందర్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బాలరాజు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి రమణ రెడ్డి, తిరుపతి రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పిహెచ్‌సి వైద్యాధికారి డా.గోపినాథ్

## మాదారంలో ఉచిత వైద్య శిబిరం




మహాముత్తారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిహెచ్‌సి వైద్యాధికారి డా.గోపినాథ్ అన్నారు. గురువారం మాదారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని 53మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇద్దరికి జ్వరం ఉన్నట్లు గుర్తించి వారికి రక్త పరీక్షలు చేసి మందులను అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజీమా బేగం-అల్లాఉద్దీన్, వైద్యాధికారిణీ డా.అరుణ, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, రజిత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాపురం చెరువుకు నీరటిని నియమించాలి

## నీటి సంఘం మాజీ అధ్యక్షుడు సమ్మయ్య

మల్హర్‌రావు, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని కాపురం శివారులో కాకతీయులు నిర్మించిన పురాతన కాపురం చెరువుకు నీరటిని నియమించాలని కాపురం నీటి సంఘం మాజీ అధ్యక్షుడు అక్కపాక సమ్మయ్య గురువారం ప్రకటనలో సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాపురం చెరువు ఆయకట్టు కింద సుమారు 1000ఎకరాల పైచిలుకు రైతుల వ్యవసాయ పొలాలు సాగు చేస్తున్నారని, తాడిచర్ల గ్రామానికే గుండెకాయ లాంటి ప్రధాన చెరువుపై నీరటి లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీరటి లేకపోవడంతో రైతులే నీరటిలా మారి నీటిని విడుదల చేసుకునే దుస్థితి నెలకొందన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని కాపురం చెరువుపై నీరటిని నియమించాలని ఆయకట్టు రైతుల తరపున విజ్ఞప్తి చేశారు.




# త్యాగాల చరిత్ర కాంగ్రెస్ పార్టీదే..

## -ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



మల్హర్‌రావు, ఆగస్టు 11, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్యోద్యమం నెంచి మొదలుకొని నేటి వరకు కాంగ్రెస్ పార్టీదే త్యాగాల చరిత్ర అని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. 75వ స్వాతంత్ర్య ఉత్స వాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మండలకేంద్రంలోని తాడిచర్ల, మల్లారం, చిన్నతూండ్లలో ఆజాదీ కా గౌరవ్ యాత్రలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఇందారపు చంద్రయ్య, ధనపునేని అశోక్ రావు, సురేష్ రావు, మేనం సత్యనారాయణ, బొమ్మ మల్లారెడ్డి, నర్సింగరావు, మురళీధర్ రావు, చిగురు సదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందలో విద్యార్థుల రక్షాబంధన్ వేడుకలు



కాటారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని వివేకానంద విద్యాసంస్థల్లో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వలుస వందన రాఖీ పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థులు రాఖీలు కట్టి, తీపి పంపకాలు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..సమాజం సుఖశాంతులతో విలసిల్లాలంటే దేశ ప్రజలంతా సోదర భావంతో మెలగాలనే ఈనాటి రక్షాబందనే దేశ రక్షణకు శ్రీరామ రక్షగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో దేశ సమైక్యతకు పాటుపడాలని ఉద్బోదించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ భక్తిని చాటిన ఆదర్శ విద్యార్థులు

కాటారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైస్కూల్ గారెపల్లిలో చిన్నారులు జాతీయ జెండాలను చేతబూని 75సంఖ్య ఆకారంలో సెల్యూట్ చేస్తూ జనగణమన ఆలపించారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపక ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## 2కె రన్ లో పాల్గోన్న అదికారులు, ప్రజాప్రతినిదులు



మొగుళ్ళపల్లి, ఆగష్టు11, ప్రభాతవార్త

స్వాతంత్ర్య పోరాట స్పూర్తి ప్రజలందరిలో మేల్కొలిపే విదంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని ఎంపిపి యార సూజాత సంజీవ రెడ్డి,జెడ్పిటిసి జోరుక సదయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో గురువారం 2 కె రన్ నిర్వహించగా ఎంపిపి జెండా ఊపి ప్రారంబించారు. యువతి, యువకులు, పాఠశాల విధ్యార్దులు. ప్రజాప్రతినిదులు .అదికారులు ఉత్సాహంగా పాల్గోన్నారు. అనంతరం 2 కె రన్ లో గెలుపోందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్దానిక సర్పంచ్ మోటే దర్మారావు, ఎంపిటిసి ఎర్రబెల్లి వనితపున్నంచందర్‌రావు, వైస్ ఎంపిపి రాజేశ్వరావు, ఎంపిడివో కృష్ణవేణి, ఆర్ఐ సురెందర్ రెడ్డి, వైధ్యాదికారి డా.జయపాల్, ఎపిఎం రవివర్మ, ఎంపివో శ్రీనివాస రావు తదితరులు పాల్గోన్నారు.

## రేషన్ డిలర్ల సమస్యలు పరిష్కరించాలి



మొగుళ్ళపల్లి,ఆగష్టు11,ప్రభాతవార్త

రేషన్ డిలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల రేషన్ డిలర్లు తహసీల్దార్ పి.సుమన్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మండల రేషన్ డిలర్లు సంఘం అద్యక్షుడు నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ కోత్త వేయింగ్ మిషన్లతో డిలర్లు సతమతమవుతున్నారని, సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13 రేషన్ షాపుల బంద్ చేయండం జరుగుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షురాలు గంగాదరి లావణ్య,బోచ్చు లక్ష్మి,బజ్జురి చంద్రమెగిళి తదితరులు పాల్గోన్నారు.

## అబివృద్ధి నిదుల వివరాలివ్వండి



మొగుళ్ళపల్లి,ఆగష్టు11,ప్రభాతవార్త

గ్రామ పంచాయితీల అబివృద్ది కోరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిదులు,రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేసిన నిదుల వివరాళివ్వాలని కోరుతూ బిజెపి మండల పార్టీ అద్యక్షుడు చెవ్వ శేషగిరి ఆద్వర్యంలో గురువారం ఎంపిడివో,మండల వ్యవసాధికారికి సహచట్టం కింద దరఖాస్తు చేశారు.

**జాతీయ జెండాల పంపిణి...**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ప్రధానమంత్రి నరెంద్ర మోడి ప్రవేశపెట్టిన ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో జాతీయ జెండాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలాని తేలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదువు రాం చంద్రరెడ్డి, భూపాలపల్లి నియోజక వర్గ కన్వినర్ మోరె రవిందర్ రెడ్డి, కుమ్మరి సారయ్య, మండల ఉపాద్యక్షులు బలుగురి కిషన్ రావు, చంద సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి బండారిశ్రీనివాస్, గాజుల నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

## బస్‌లో నొప్పులు - ఆసుపత్రిలో ప్రసవం

భూపాలపల్లి, ఆగష్టు11, ప్రభాతవార్త

మహముత్తారం మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన సెగ్గెం లహరి భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రిలో పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఈ మహిళ పరకాలకు వెళ్లి మహిళా డాక్టర్‌ను సంప్రదించగా ప్రసవానికి మరి కొన్ని రోజులు పడుతుందని చెప్పడంతో తిరిగి ఆర్టీసి బస్‌లో మహాముత్తారం వైపు వస్తుండగా ఆ గర్భవతికి పురిటినొప్పులు ప్రారంభం కావటంతో డ్రైవర్ చాకచక్యంగా అతివేగంగా బస్సును నడిపి భూపాలపల్లిలోని వంద పడకల ఆసుపత్రికి చేర్చారు. డాక్టర్ మౌనిక ఆద్వర్యంలో స్టాఫ్ నర్స్ మానస, నరేష్, సౌందర్యలు సెగ్గెం లహరి సాధారణ ప్రసవం చేశారు.

ప్రసవించిన బాబు 3 కిలోలు ఉండగా తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆసుపత్రి సూపరెండెంట్ ఆకుల సంజీవయ్య తెలిపారు. సమయాను కూలంగా స్పందించిన ఆర్టీసి డ్రైవర్‌తో పాటు వైద్య ఆరోగ్య సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

మొగుళ్ళపల్లి,ఆగష్టు11,ప్రభాతవార్త

మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల ఆద్వర్యంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.వజ్రోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ సమైక్యతను తెలియజేసే విదంగా జాతీయ జెండాలతో విద్యార్ధినీ, విద్యార్ధులు, ఉపాద్యాయులు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరహరి పద్మవెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ స్వామి, ఎన్సీసీఆపిసర్ రాజయ్య, ఉపాద్యాయులు సదానందం, రవీందర్, మదుసుదన్ విద్యార్ధులు తదితరులు పాల్గోన్నారు.




## 18వ రోజుకు చేరిన విఆర్ఏల నిరాహార దీక్షలు



భూపాలపల్లి, ఆగస్టు09, ప్రభాతవార్త

విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరాయి. కాగా 18వ రోజు సహపంక్తి భోజనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తరాలరమేష్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల రాజు, కల్వల శ్రీనివాస్, పక్కల మొగిలి, పొనగంటి మోహన్‌బాబు, రమేష్, రవి, రాజుకుమార్, సమ్మయ్య, రమేష్, రాజేష్, వరుణ్, శ్రావన్, రజిత, రాజయ్య, సాయిలు, బిక్షపతి, గిరి, సమ్మక్క, శంకరమ్మ పాల్గోన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్...

టేకుమట్ల(భూపాలపల్లి), ఆగస్టు 11, ప్రభాతవార్త

75వ భారత స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో అధికారులు ప్రజాప్రతినిధులు గురువారం ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామ శివారులో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం నుండి మండల కేంద్రంలోని నూతన పోలీస్ స్టేషన్ వరకు ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డితో పాటు స్థానిక ఎస్సై తమాషారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా నూతన పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర ్భంగా రాష్ట్ర ప్రభుత్వం 10రోజుల పాటు భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మండల ప్రజలు భాగస్వాములై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి, ఎంపిటిసి సభ్యుడు ఆది సునిత రఘు, వైస్ ఎంపిపి పోతనవేణి ఐలయ్య, ఎంపిటిసి సంగి రవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు అన్ని శాఖల అధికారులు విద్యార్థులు యువకులు తదితరులు పాల్గోన్నారు.



## చెక్ పవర్ మెంబర్‌గా సుధాకర్ ఎన్నిక



భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామ పంచాయతి చెక్ పవర్ మెంబర్‌గా తంగళ్లపల్లి సుధాకర్ ఎన్నికయ్యారు. గ్రామ పంచాయతి ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి పర్యవేక్షణలో ఈ ఎన్నిక జరిగింది. మెజార్టి వార్డు మెంబర్‌లు సుధాకర్‌కు ఓటు వేయటంతో ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ ఎండి మైనోద్దిన్, ఎంపిపి మందల లావణ్యవిద్యాసాగర్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అద్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, నాయకులు బండి శ్రీనివాస్, కౌటం లక్ష్మయ్య, గౌడ మహేష్, పింగిలి రవీందర్‌రెడ్డి, పినిగాని నర్సయ్య, దొడ్ల రాములు తదితరులు పాల్గోన్నారు.

## బీజేవైఎం తిరంగా యాత్ర ముగింపు



భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త

ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంను బీజేవైఎం జిల్లా అద్యక్షుడు గొర్రె శశికుమార్ ఆద్వర్యంలో తిరంగా యాత్ర చేపట్టగా గురవారం భూపాలపల్లి పట్టణంలో ముగిసింది. రేగోండ మండలంలో మొదలైన తిరంగా యాత్ర చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, గణపురం, భూపాలపలిల వరకు 100 కిలో మీటర్లు సాగిందాఇ. ఈ కార్యక్రమంకు రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నిషిదర్‌రెడ్డి, గొర్రె శశికుమార్, ఒరుగంటి భగవాన్, గుర్రం రమేష్, కాంపెల్లి మధుకర్, గాలిఫ్, మంద మహేష్, కౌడగాని రాకేష్, దయ్యాల కిరణ్, బుర్ర సాయికుమార్, రాజ్‌కుమార్, సత్యనారాయణ పాల్గోన్నారు.

## ప్రజాపిత బ్రహ్మకుమారి సెంటర్‌లో రాఖీ మహోత్సవం

జనగామ టౌన్, ఆగస్టు11, ప్రభాతవార్త:

రక్షాబంధన్ సందర్భంగా గురువారం ప్రజాపిత బ్రహ్మకుమారి సెంటర్‌లో రాఖీ మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తకు బ్రహ్మకుమారి బికె విజయ రాఖీకట్టారు. ఈసందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆద్వర్యంలో ఆజాద్‌కి అమృత్ సందర్భంగా దేశానికి స్వతంత్రం వచ్చి 75సంవత్స రాల సందర్భంగా 75పూలకుండీల చెట్లను కౌన్సిలర్ మహంకాళి హరిశ్చ ంద్ర గుప్తా పంపణీ చేశారు. ఉత్సవాల సందర్భంగా పూలకుండీలను పంపిణీచేయడం మంచినిర్ణయం అని అభినందించారు. కార్యక్రమంలో బికె పద్మ, రామిని సత్యనారాయణ, నందు బజాజ్,రామ్మూర్తి, తదితరులు పాల్గోన్నారు.

# స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ సాకారం

*- తెలంగాణకు మరో గాంధీలా కేసీఆర్ - రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు*

*తొర్రూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
భారత జాతీయోద్యమం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ రథసారధిగా తెలంగాణను సాధించారని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో 2కె ఫ్రీడం రన్‌లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు 2కె ఫ్రీడం రన్‌లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఫ్రీడం రన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలోని ప్రతి ఒక్కరు వారి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు. తెలంగాణ గాంధీగా కేసీఆర్‌ను ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, డిఎస్పీ రఘు, సిఐ సత్యనారాయణ, ఎస్సైలు సతీష్, రాంజీ, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి ఎర్రబెల్లిని సన్మానిస్తున్న ఫీల్డు అసిస్టెంట్లు**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డు అసిస్టెంట్లను మరల తీసుకోవడం హర్షించదగ్గ విషయమని తొర్రూరు మండల ఫీల్డు అసిస్టెంట్లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఫీల్డు అసిస్టెంట్లు ఘనంగా శాలువాతో సన్మానించారు.

## తెలంగాణలో కమలం జెండా ఎగురవేస్తాం



*తొర్రూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం బిజెపి పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ప్రజా సంగ్రామ యాత్ర సమన్వయ కర్త పెద్దోళ్ల గంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన ముఖ్య హాజరై మాట్లాడుతూ 14,15,16 తేదీలలో ప్రజా సంగ్రామ యాత్రలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ పాల్గొని టీఆర్ఎస్ పార్టీకి చేస్తున్న అరాచకాలను ఎక్కడికక్కడ ఎండగట్టి ప్రజలకు చేరువవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య, పట్టణాధ్యక్షులు పల్లె కుమార్, వెంకట్ రెడ్డి, వెంగళ్ రావు, దామోదర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, చౌడ రమేష్, కౌన్సిలర్ కొల్పుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పగిడిపల్లిలో తీజ్ వేడుకలు



*తొర్రూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను తొమ్మిది రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో ఉండి మారమ్మయాడిని పూజించుకొని తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం చిన్నగూడూరు మండలం, పగిడిపల్లి గ్రామం, బాబోజి తండాలో సర్పంచ్ బానోత్ శిరీష మంగీలాల్ అధ్యక్షతన గిరిజనుల సాంప్రదాయాలతో నృత్యాలు చేస్తూ తీజ్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు గుగులోతు మంగ్యా నాయక్, భిక్యానాయక్, మాజీ ఎంపీటీసి బానోత్ యాకూబ్, రవీందర్, శ్రీనివాస్, రాము, వీరన్న, పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

*కేసముద్రం, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
సర్ధార్ సర్వాయి పాపన్న జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిగా ఉండాలని గోపా జిల్లా అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను గోప మండలాధ్యక్షులు కుంటిగంటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ ఖిల్లాపై స్వాతంత్ర్య జెండాను ఎగురవేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఎన్ని తరాలు గడిచిన పాపన్న గౌడ్ పోరాటం ఆదర్శవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీకటి శ్రీనివాస్, సదానందం, గొర్రె వెంకన్న, సమ్మెట వెంకన్న, బండారు బ్రహ్మం, గడ్డం రాజశేఖర్, గోపి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య యోధుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి



*కేసముద్రం, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
స్వాతంత్ర్యం సాధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అంబేద్కర్ సెంటర్ నుండి విలేజ్ కేసముద్రం ప్రభుత్వ పాఠశాల వరకు స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన గురుతరమైన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియచేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి వోలం చంద్రమోహన్, ఎస్సై రమేష్ బాబు, తహశీల్దార్ ఫరీదుద్దీన్, ఎంపీడీవో రోజారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డు అసిస్టెంట్లను ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవడం హర్షణీయం



*కేసముద్రం, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
గతంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామీణ ప్రాంతంలో ఫీల్డు అసిస్టెంట్లుగా పనిచేసిన సిబ్బందిని మళ్లీ విధుల్లోకి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకోవడం పట్ల హర్షనీయమని ఎంపీపి వోలం చంద్రమోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి చిత్రపటానికి ఫీల్డు అసిస్టెంట్లతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డు అసిస్టెంట్ల యూనియన్ మండలాధ్యక్షులు నానాబాల రమేష్, శ్రీనివాస్, మల్లయ్య, సంజీవ, రవి, రమేష్, లావణ్య, ఉమ, తవేర, రమేష్, అనిల్ కుమార్, రాజశేఖర్, రజిత, బిల్లు, పాల్గొన్నారు.

## తండాలలో ఘనంగా తీజ్ వేడుకలు

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
లంబాడ గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే తీజ్ పండుగను పురస్కరించుకొని గురువారం మండలంలోని అమనగల్ గ్రామ శివార్ బలరాం తండ గ్రామ పంచాయితీలో లంబాడ యువతులతో పాటు తండ పెద్దలు వేడుకల్లో పాల్గొని సంబురాలు జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రకాలుగా తీజ్ ఉత్సవాలను జరుపుకుని ముగింపు సందర్భంగా తండా పెద్దలతో కలిసి సమీపంలో ఉన్న చెరువులో గోధుమలతో మొలకెత్తిన నారును బుట్టలో పెట్టి నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు ఇస్లావత్ కిషన్ నాయక్, ఇస్లావత్ కోటి నాయక్, జవహర్‌లాల్, వెంకన్న, మంగీలాల్, శ్రీనివాస్, సంతోష్, యువతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఫ్రీడం 2కె రన్‌లో జర్నలిస్టులు

*మహబూబాబాబాద్ అగస్టు 11 ప్రభాతవార్త:*
బారతప్రభుత్వం అజాదీకా అమృతన మహోత్సవ్ పేరుతో బారిఉత్సహాలను నిర్వహింస్తుండటంతోఅందులోబాగంగానే గురువారం జిల్లాపోలీసుల అద్వర్యంలో జిల్లాకేంద్రంలో స్వతంత్రబారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ప్రీడం2కెరన్ ను నిర్వహించారు. జాతీయస్ఫూర్తిని నింపుతూ సాగినీ 2కెరన్‌లో జిల్లాకేంద్రంలోని జర్నలిస్టులుకూడా పాల్గోన్నారు. ఈ ప్రీడం2కెరన్‌లో పాల్గోన్న వారిలో మద్దినేని గుట్టయ్య, గాడిపల్లిశేఖర్ ,చందూ, మహేస్, ఉదయ్‌దీర్, రంగా, పురుషోత్తం, పవన్, రాహుల్ ,పాష, విష్ణు తదితరులు ఉన్నారు.

## వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



*మరిపెడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం॥లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 22 వరకు గ్రామగ్రామాన వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా కార్గిల్ స్తూపం నుండి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు 2కె ఫ్రీడం రన్‌ను జాతీయ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఈనెల 13న ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. గిరిజన తండాలలో సైతం పండుగ వాతావరణం నెలకొల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## వైద్యులు స్థానికంగా ఉండాలి: డా॥ మురళీధర్

*మరిపెడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:*
ప్రభుత్వ దావఖానాల్లో వైద్యులు స్థానికంగా ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలని తొర్రూరు ఉపవైద్యాధికారి మురళీధర్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టరు, సిబ్బంది హాజరు పట్టికను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలతో పాటు గిరిజన తండాలలో బూస్టర్ డోస్‌లు 100 శాతం పూర్తి చేయాలని డా॥ రవిని ఆదేశించారు. కరోనా వైద్యపరీక్షలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కోటేశ్వరి, కృష్ణ, శోభ, సరళ, తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి జైలుకు నల్లబెల్లం వ్యాపారి

*గూడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త*
మండలంలోని లైన్‌తండాకు చెందిన నల్లబెల్లం వ్యాపారి అజ్మీరా సూర్యపై పిడి యాక్టు కింద కేసు నమోదు చేసి గురువారం చర్లపల్లి జైలుకు పంపించినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. గత కొంత కాలంగా నల్లబెల్లం విక్రయిస్తున్న సూర్య అనేకసార్లు పట్టుపడగా పలు కేసులు నమోదు చేయడం జరిగిందని, మళ్లీ అదే వ్యాపారం చేస్తూ పట్టుపడగా పిడి యాక్టుకింద కేసు నమోదు చేసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సూర్యను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించినట్లు సిఐ తెలిపారు. చట్ట వ్యతిరేకంగా నల్లబెల్లం విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిఐ భిక్షపతి హెచ్చరించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరికి గాయాలు

*కొత్తగూడ ఆగస్టు 11 ప్రభాతవార్త*
రెడు ద్వీచక్ర వాహనాలు ఢీ ఒక్కరికి తీవ్రగాయాలు ఆయిన సంఘటన గువ్వలబోడు వద్ద జరిగింది. వివరాలుఇలా ఉన్నాయి. కొత్తగూడ గాంధీ నగర్ నుండి ద్వీచక్ర వాహనంపై సాబావత్ రాజ్‌కుమార్ నర్సంపేటకు వెళ్లుతుండగా గువ్వలబోడు వద్ద భూపాలపల్లి నుండి ఇల్లందుకు ద్వీచక్రంపై వెళ్లుతున్న మరోక వ్యక్తి ఢీ కొట్టడంతో రాజ్‌కుమార్ కాలుకి తీవ్రగాయాలు అవ్వడంతో అతన్ని నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.

# జాతీయ సమైక్యతను చాటుతూ ఫ్రీడమ్ రన్



పెద్దవంగర,ఆగష్టు 11, ప్రభాతవార్త

75 ఏళ్ల వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ సమైక్యతను చాటుతూ ఏస్సై ఎస్కే రియాజ్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడమ్ రన్ పాల్గోన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని తహశీల్దార్ రమేష్ పెర్కోన్నారు. స్వాతంత్ర భారత వజ్రోత్స వాలను పురస్కరించు కుని మండల కేంద్రంలో ఆయన జెండా ఊపి ఫ్రీడమ్ రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెణుగోపాల్ రెడ్డి,ఆర్ఐ లష్కర్, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఎంపిటిసి రవీందర్ నాయక్, శ్రీనివాస్, విద్యార్థులు, యువకులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ బానిస సంకేళ్లు తెంచుకుని యావత్ భారతమని స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ 75 ఏళ్ల గడుస్తున్న శభ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా 15 రోజులు సంబరాలు,దేశ భక్తి పెంపోదించే కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం అందులో భాగంగా మండల వ్యాప్తంగా రోజువారిగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉవ్వేత్తున కోనసాగుతున్నాయని, మండలంలో ఫ్రీడమ్ రన్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి దన్యావాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిష్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అంగాన్‌వాడి మహిళలు, ఉపాద్యాయులు, మండల విలేకరులు తదితరులు పాల్గోన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంతో మేలు

## రైతులకు ఉచిత లేగ దూడలు పంపిణీ

నెల్లికుదురు, ఆగష్టు 11, ప్రభాతవార్త

సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, రసాయనాలు వాడకుండ సేంద్రీయ పంటలతో ప్రతి ఒక్కరి ఆరోగ్యకరమైన మేలు జరుగుతుందని స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ గోశాలకు చెందిన రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ ఆదేశాను సారం ఉచిత లేగదూడలను సర్పంచ్ యాదగిరిరెడ్డి, గాడిపెల్లి రాజేశ్వర్‌రావు చేతుల మీదుగా రైతులకు ఉచిత లేగదూడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేడు రైతులు పంటల్లో వాడే రసాయనాలతో భూసారం తీవ్రంగా దెబ్బతినడంతో రసాయనాలతో పండించిన పంటలను మనం తీసుకోవడం ద్వార అనేక రకాలైన వ్యాదులు రావడానికి కారణమౌతున్నాయన్నారు. దీనికితోడు రైతులకు వ్యవసాయంలో పెట్టుబడికూడ పెరిగి తీవ్రఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారన్నారు. అందుకే రైతులకు లేగదూడలను ప ంపిణీ చేయడంతో రైతులకు వాటినుండి వచ్చే మూతమ్రు,పేడ,గడ్డివంటి వాటితో సేంద్రీయ ఎరువు తయారై,ఈ ఎరువును వాడుకోవడం వలన రైతులకు రసాయన మందుల వినియోగం తగ్గి, రైతులు ఆర్థికంగా బలపడాలన్నదే మహేష్ ఆగర్వాల్ ఏకైక లక్ష్యం అన్నారు. గోశాల ప్రతినిధులు ఆకుల యాకన్న, వీరేష్, కిరణ్, అనీల్, రైతులు బుగ్గయ్య, రమేష్, యాకయ్య, వెంకటయ్య, సందీఫ్ పాల్గోన్నారు.

### పెద్దవంగరలో......

పెద్దవంగర : గోవులను సంరక్షిస్తేనే భవిష్యత్‌లో రైతుల మనుగడ సాధ్యమవుతుందని తెలంగాణ గోశాల ఫెడరెషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో మహేశ్వరీ గోశాల ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు మహేష్ ఆగర్వాల్ అదేశాల మేరకు రైతులకు ఉచితంగా లేగదూడలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం వల్ల ఆరోగ్యకర సమాజం తయారవుతుందన్నారు. రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ,మూత్రం ద్వారా సేంద్రియ పద్దతిలో పంటలు పండించి భూసరాన్ని కాపాడి అధిక దిగుబడి పోందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు మనోహర్, గోశాల ప్రతినిధులు కిరణ్,భాస్కర్,రాములు తదితరులు పాల్గోన్నారు.





# తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలి




పెద్దవంగర,ఆగష్టు 11,ప్రభాతవార్త

తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని తెరాస మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఈ నెల 13 తేదిన గిరిజన నాయకుల ఆధ్వర్యంలో జరిగే తీజ్ ఉత్స వాలను గిరిజన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గోంటారని తెలిపారు. ఈ కార్యమ్రంలో తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఎంపిటిసి బానోతు రవీందర్ నాయక్,మండల పార్టీ ఉపాధ్యాక్షుడు బానోతు వెంకన్న నాయక్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, సర్పంచులు పటేల్ నాయక్, రాజేందర్ నాయక్, భీమానాయక్, నాయకులు హేమాని నాయక్, బాలు నాయక్, దేవా నాయక్,సమన్,మల్లు నాయక్, యాకు నాయక్, మహేందర్, వెంకట, నాగరాజు, శంకర్ నాయక్ పాల్గోన్నారు.

### ఘనంగా తీజ్ పండుగ

మండలంలోని రెడ్డికుంట తండా, సోమ్లతండా,శంకర్ తండాలలో గురువారం తీజ్ పండుగను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భక్తి శ్రద్దలతో జగదాంబమాతాకు,సేవలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండ పెద్దమనిషి ఇంటి ముందు బుట్టలలో మొలకెత్తిన గోధుమ మొలకలను ఉంచి నిమజ్జనం చేసి తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగ్గ నాయక్,ఎంపిటిసి బానోతు రవీందర్ నాయక్, తండా పెద్దలు, నాయకులు, మహిళలు పాల్గోన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బిజెపి పతనం ఖాయం

నర్స ంపేట, ఆగష్టు 11, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ చేయకపోతే తెలుగు నేలపై బిజెపి పార్టీ పతనం ఖాయమని మహాజన సోషలిస్టు పార్టీ నర్స ంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. గురువారం స్థానిక నర్స ంపేట ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్ ముందు ప్రజా ప్రదర్శన నిరసన ర్యాలీ తెలంగాణ అమరవీరుల స్థూపం నుండి బస్టాండ్ మీదుగా మున్సిపాలిటి కార్యాలయం అంగడి బజార్ అంబేద్కర్ సెంటర్ పోలీస్ స్టేషన్ మీదుగా ఎంఆర్వో కార్యాలయం వరకు 200 మంది నిరసనకారులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి లావణ్య, మహాజన సోషలిస్టు జిల్లా నాయకురాలు కాగితాల శ్రీనివాస్, మాదాసి బాబు, వేల్పుగొండ రాజు, సుధాకర్, దామెర సుధాకర్, బొంత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నారాయణతండాలో ఉచిత వైద్యశిబిరం

దుగ్గొండి, ఆగష్టు 11, ప్రభాతవార్త

మండలంలోని నారాయణతండాలో దుగ్గ ్గండి ప్రాథమికా ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. డాక్టర్ ప్రార్థన లాలస అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర మధు, ఎంపిటిసి మాలోతు చంద్రు, ఉపసర్పంచ్ సమ్మయ్య, ఏఎన్ఎం ప్రేమలత, బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, అంగన్‌వాడి టీచర్ భారతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి





నెల్లికుదురు,ఆగష్టు 11,ప్రభాతవార్త

స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు నిండిన సందర్భంగా ప్రధాని మోడీ పిలుపు మేరకు ఆజాదిక అమృత మహోత్సవంలో బాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బిజేపి యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి,మండలంలోని రత్తిరాంతండా ఎంపిటీసి గుగులోతు మదన్‌లాల్ పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్,నల్లగుట్ట తండ సర్పంచ్ బీముడు,పంచాయతీ కార్యదర్శి రమాదేవి,గ్రామ ప్రజలు తండావాసులు పాల్గొన్నారు.

### పెద్దవంగరలో...

పెద్దవంగర : స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తియి దేశంలో అమృతోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని సర్పంచ్ దీపికసోమనర్సింహరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని బోమ్మకల్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి జాతీయ జేండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జేండా ఎగురవెసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, మాజీ ఎంపిటిసి వెంకట్రామయ్య, నాయకులు రామ్మూర్తి యాదవ్, నాగయ్య, వీరయ్య, బాలరాజు, శ్రీను తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా వజ్రోత్సవ వేడుకలు



నర్సింహులపేట,ఆగష్టు 11,ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహాం నుండి గంగమ్మదేవి ఆలయం వరకు ఉదయం 2కే రన్ 5వందల మందితో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యువకులు, నాయకులు, అధికారులు జాతీయ జెండాలను చేతపట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీల, జడ్పిటీసి సంగీత, తెరాస మండల అధ్యక్షులు దేవేందర్, సర్పంచ్ రజితారెడ్డి, తహశీల్దార్ విజయ కుమార్, ఎంపిఓ సోంలాల్, నాయకులు యాదగిరిరెడ్డి, రాంరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# కష్టాకాలంలో కూడా సంక్షేమ పథకాల కొనసాగింపు



*గూడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త*

రెండేళ్లుగా కోవిడ్ కారణంగా రాష్ట్రం ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, మరోవైపు నిధుల కేటాయింపుకు కే ంద్రం సహకరించనప్పటికీ కెసిఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ ప్రభుత ్వం సంక్షేమ పథకాల అమలులో ఏ మాత్రం వెనకడుగు వేయకుండా అమలు చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నెలనెలా సకాలంలో ఆసరా పెన్షన్లు ఇవ్వడమే కాకుండా కొత్తగా రాష్ట్ర వ్యాప్తంగా మరో 10 లక్షల మందికి ఆసరా పెన్షన్లు ఈనెల నుండే ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, రైతు బంధు నిధులు కూడా రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు సాగు, తాగు నీరు అందించడం, నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును అందించడం జరుగుతున్నదన్నారు. నెల రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆర్అండ్‌బి, పిఆర్, ఐటిడిఓ రోడ్లు చాలా వరకు ధ్వంసమైన వాటిని మరమ్మతులు చేసి మంచిగా తీర్చి దిద్దడానికి నియోజకవర్గంలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్ కింద రూ. 10 కోట్లు నిధులు విడుదలయ్యాయని, ధ్వంసమైన రోడ్లకు సంబంధించి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు దగ్గరుండి అధికారులతో ఎస్టిమేషన్లు వేయించి మంజూరు చేయించుకోవాలని కోరారు. మండల ఎంపిపి, జెడ్పీటీసి ఉదాసీనంగా ఉండకుండా మండలంలోని ప్రజా సమస్యలను పట్టించుకోవాలని, అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వసతిగృహాలలో వాటర్‌ప్లాంట్లను పునరుద్దరించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలను గ్రామాలలో ఘనంగా జరుపుకోవాలని, పండుగ వాతావరణం కనిపించాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాల కొరకు రూ. 90 లక్షలు సిడిపి నుండి కేటాయించడం జరిగిందని, ఎంపిటిసిలు ఈ నిధులతో రోడ్ల నిర్మానాలు చేపట్టాలని కోరారు. నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాల కొరకు కూడా ప్రభుత్వ నిధులు విడుదల చేయనున్నారని తెలిపారు. కరోనా వాక్సిన్ బూస్టర్ లెవల్ వరకు పూర్తి శాతం లక్ష్యం సాధించాలని, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను కోరారు. సర్పంచ్‌లు గ్రామాలలో పారిశుద్యంతో పాటు ప్రజల సమస్యల పట్ల ధృష్టి సారించాలని, రాజకీయాలకతీతంగా వాటి పరిష్కారం కొరకు తనను సం ప్రదించవచ్చని అన్నారు. మండల సభలో శాఖల వారీగా జరిగిన సమీక్షలకు సంబంధించి మిషన్ భగీరథ అంశంపై సభ్ ్యులు చేసిన ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యుత్‌శాఖ సమీక్షకు సంబంధించి ఎఇలు రాకుండా లైన్‌ఇన్స్‌పెక్టర్‌ను సభకు పంపించం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సదరు ఉదో ్యగిని బయటకు పంపించారు. సభ అనంతరం ప్రభుత్వ ఉత్తర్వులతో తాజాగా విధుల్లోకి చేరిన ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఇదే క్రమంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి సీ ్వట్ ్స తినిపించారు. ఈ మండలసభలో ఎంపిపి సుజాత, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, వైస్ఎంపిపి ఆరె వీరన్న, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిఓ ప్రసాదరావు, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, వ్యవసాయాధికారి రాకేష్, పిహెచ్‌సి వైద్యాధికారి సాయినాథ్, ఎటిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మచ్చర్ల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే...**

మండలంలోని మచ్చర్ల ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గురువారం సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేసారు. అదనంగా మరికొన్న అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిడిపి ద్వారా కూడా కొంత ఎమ్మెల్యే కొంత గ్రాంటును మంజూరు చేసారు.

ఆ నిధులతో చేపట్టాల్సిన పనుల గురించి కూడా ఆయన పలు సూచనలు చేసారు. అదే విధంగా గూడూరులో బంజారా సోదరులు నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాల వేదికను ఎమ్మెల్యే సందర్శించి గోధుమ బుట్టల్లో గంగాజలం చలా ్లరు. తీజ్ వేడుకను ఘనంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులను కోరారు. ఆ తర్వాత గూడూరు శివారు వడ్డెరగూడెంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మగుడిలో గురువారం అమ్మవారి విగ్రహప్రతిష్ఠ జరగగా అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని మొక్కుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు, టిఆర్ఎస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి

**50 మీటర్ల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన**

*కొత్తగూడ ఆగస్టు 11 ప్రభాతవార్త*





మనదేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న సందర్భంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ చేపట్టిన సంగతి తెలిసిందే, ఇందులో భాగంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని, స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొత్తగూడ తహశీల్ధార్ చందా నరేష్, ఎస్సై నగేష్ అన్నారు. స్వాతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు ఫ్రీడమ్ 2కే రన్ ను గురువారం మండల కేంద్రంలోని అంబేధ్కర్ విగ్రహం నుండి ఇల్లందు బైపాస్ రోడ్డు మీదుగా పోలీస్ స్టేషన్ గుండా అంబెద్కర్ వద్దకు 5 కిలోమీటర్లు నిర్వహించారు. ఫ్రీడమ్ 2కే రన్‌లో ఎస్సై నరేష్, తహశీల్ధార్ నగేష్, ఎంపీడీవో భారతి, ఎంపీవో సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్, వైద్యాధికారి సరోజ, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ పుల్సం పుష్పలత, ఎంపీపీ విజయరూప్‌సింగ్, సర్పంచ్ మల్లెల రణధీర్‌లతో పాటు మండల వ్యాపారస్తులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అటవిశాఖ అధికారులు, దాదాపు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రామలక్ష్మి, టీచర్లు, పాత్రికేయులు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు ఆగబోయిన రవి, సంజీవ్, టీఆర్ఎస్ మండల నాయకులు కొమ్మణబోయిన వేణు, నెహ్రూనాయక్, బీజేపీ నాయకులు నవీన్‌నాయక్, మురళీ, రవి, కాంగ్రెస్ నాయకులు లావణ్యవెంకన్న, ఏపీఎం రఘోత్తంరెడ్డి, సన్‌రైస్ స్కూల్ హెచ్‌ఎం తాటి శ్రీనివాస్‌ఆటోయూనియన్ డ్రైవర్లు రాజన్న, స్వామి, ఇస్మాయిల్ అందరు 50 మీటర్ల జాతీయ జెండాను పట్టుకొని, జాతీయ గీతాలతో ఫ్రీడమ్ 2కే రన్ భారి ప్రధర్శన నిర్వహించారు.

# 100 మొక్కలు నాటిన ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్

*కొత్తగూడ ఆగస్టు 11 ప్రభాతవార్త*



మండలంలోని పొగుళ్ళపల్లి గ్రామపంచాయితీలోని సొసైటీ ఆవరణలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఆగస్టు 8 నుండి 22 తేది వరకు ద్వీసప్త ఉత్సవంలో భాగంగా గురువారం సొసైటి కార్యాలయం ఆవరణలో 100 మొక్కలు ఉమ్మడి వరంగల్ జిల్లా ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి నాటారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణుయాదవ్, సర్పంచ్ అజ్మీర మంగమ్మరవి, ఎంపీటీసీ భైరబోయిన సదానందం, వేలుబెల్లి ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణివెంకటేష్, పాలకవర్గ సభ్యులు బోనగిరి యాకయ్య, గజ్జి కొమురెల్లి, గ్రామ పెద్దలు కొమ్మణబోయిన మల్లయ్య, భైరబోయిన బుచ్చిరాములు, సాంబయ్య, మొగిళీ, బత్తుల ఉత్తరయ్య, జూల యాకయ్య, చిలుకల అశోక్, కావటి సదానందం, రాజయ్య, దూదికట్ల శ్రీనివాస్, సంఘం సీఈఓ నల్లపూరి వెంకన్న, సిబ్బంది వెంకటేశ్వర్లు, వెంకన్న, లింగయ్య, రైతులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఫ్రీడం రన్‌కు విశేష స్పందన



*గూడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా గూడూరులో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన ఫ్రీడంరన్‌కు విశేష స్పందన లభించింది. ఫ్రీడం రన్ ఏర్పాటు గురించి ఒకరోజు ముందే పోలీసులు సమాచారం అందించిన క్రమంలో గురువారం ఉదయం 6 గంటల నుండే మండలంలోని పలు గ్రామాల నుండి యువకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడి నుండి జాతీయ జెండాలను చేతబూని మహబూబాబాద్ జాతీయ రహదారిపై చేపట్టిన ఫ్రీడం రన్‌ను బ్రాహ్మణపల్లి పల్లెప్రకృతి వనం వరకు 2 కిలోమీటరల దూరం కొనసాగించారు. అక్కడ ఏర్పాటు చేసిన వేదిక వద్ద వజ్రోత్సవ వేడుకల ప్రాధాన్యత గురించి పలువురు వివరించారు. కార్యక్రమంలో సిఐ యాసిన్, ఎస్ఐ సతీష్, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, జెడ్పీటీసి సుచిత్రలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విఆర్ఎల సమ్మెలకు అంగన్వాడీల సంఘీభావం



*గంగారం, ఆగస్టు 11, ప్రభాతవార్త*

గంగారం మండల కేంద్రంలో గత 18 రోజులుగా తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెను కొనసాగిస్తున్న మండల విఆర్ఎలకు అంగన్‌వాడీ టీచర్లు తమ సంఘీభావం తెలిపారు. సమ్మెలో భాగంగా నిర్వహిస్తున్న రిలే దీక్షల శిబిరాన్ని మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు గురువారం సందర్శించి విఆర్ఎల సమ్మెకు మద్దతు ప్రకటించారు. విఆర్ఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేసారు. కాగా తమ సమ్మెకు సంఘీబావం తెలిపిన అంన్వాడీలకు విఆర్ఎలు ముత్తయ్య, సమ్మయ్య, శ్రీనివాస్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## గంగారంలో ఫ్రీడం రన్ విజయవంతం



*గంగారం, ఆగస్టు 10, ప్రభాతవార్త*

గంగారం ఎస్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం చేపట్టిన ఫ్రీడం రన్ విజయవంతమైంది. ముందుగా ప్రకటించిన సమయానికి ఆహ్వానితులందరూ రోడ్డుపైకి చేరి ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్, తహసిల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి ముక్రం, ఎఫ్ఆర్వో చలపతి, సర్పంచ్‌లు సారక్క, సాంబయ్య, సుగుణ, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, సైప సురేష్, రంజిత్, నవీన్, శ్రీకాంత్, రాజేష్, సురేష్, సంతోష్, ఉపాధ్యాయులు, యూత్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

## -సైబర్ కాంగ్రేస్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమంలో కలెక్టర్




**భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త**
సైబర్ నేరాలపై శిక్షణ పొందిన విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో సైబర్ కాంగ్రేస్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమంను నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెల్‌ఫోన్లు, అంతర్జాలం, ఆన్‌లైన్ వేదికల వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల సంఖ్య పెరుగుతుందన్నారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలు లక్ష్యంగా సైబర్ మోసాలు, వేదింపులు అధికమవుతున్నాయన్నారు. ఈ నేపద్యంలో పిల్లలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమం పోలీస్, ఉమెన్స్ సేఫ్టీ వింగ్ సైబర్ కాంగ్రేస్ కార్యక్రమంను నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్ చదువులు అనివార్యమయ్యాయని, చదువు మాత్రమే కాకుండా వైద్యం, అమ్మకాలు, కొనుగోల్లు, ఉద్యోగాలు, లావాదేవీలు ఇలా అన్ని ఆన్‌లైన్ వేదికగా కొనసాగుతున్నాయన్నారు. సెల్‌ఫోన్లు, అంతర్జాలం వినియోగం తప్పనిసరి అయిందని, ఈ క్రమంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ఆన్‌లైన్‌లో తరగతులు వింటున్న విద్యార్థులు సైబర్ మోసాల బారిన పడకుండా అంతర్జాలంతో పాటు మొబైల్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు సైబర్ కాంగ్రేస్ అనే కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించటం కోసం జిల్లాలోని 50 పాఠశాలల నుండి 50 మంది ఉపాద్యాయుల ఆద్వర్యంలో 108 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అదనపు ఎస్పీ వి శ్రీనివాసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీ రాములు, బోనాల కిషన్, కిషోర్‌కుమార్, ఇన్స్‌పెక్టర్‌లు అజయ్, రాజిరెడ్డి, జానీ నర్సింహులు, సతీష్ పాల్గోన్నారు.



## స్వాతంత్ర్య వేడుకల్లో మమేకమైన జనం

### వజ్రోత్సవవేడుకలను జెండావూపి ప్రారంబించిన మంత్రి

### జాతీయజెండాతో ముందుబాగాన ఎస్‌పి శరత్ చంద్రపవార్

**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**
75వ స్వాతంత్ర్యవజ్రోత్స వేడుకలు జిల్లా పోలీసుల అద్వర్యంలో జిల్లాలోని అన్నిమండలాలతోపాటు జిల్లా కేంద్రంలోగురువారం ఫ్రీడం2కెరన్‌ను ఉత్సహంగా సాగింది. జాతీయస్పూర్తిని చాటుతూ మువ్వన్నెల జెండాలతో సాగిన 2కె రన్‌కు అన్నివర్గాలప్రజలు పాల్గోని జాతీయ స్పూర్తిని నింపారు. జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్‌స్టేడియంనుండి ఈఫ్రీడం2కెరన్‌ప్రారంభంకాగ ఈ 75వ స్వతంత్రవజ్రోత్స వాలవేడుకలను రాష్ట్ర గిరిజనస్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి జెండావూపి ప్రారంచగా ఈ 2కె రన్‌లో ఉద్యోగులు వ్యవసాయదారులు రోజుకూలీలు విద్యార్ధులు కార్మికులు వివిదరాజకీయపార్టీలతో పాటు మంత్రి యంపి కవిత జడ్‌పిచైర్మన్ కుమారి అంగోత్‌బిందు. ఎమ్మెల్యేశంకర్‌నాయక్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయిరాంమోహన్‌రెడ్డి, కలెక్టర్ శశాంక, ఎస్‌పి శరత్‌చంద్రపవార్, అడిషనల్ ఎస్‌పి యోగేస్‌గౌతం, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, డిఎస్‌పి సదయ్యలు జాతీయజెండాలను పట్టుకుని ఈ 2కె రన్‌లో పాల్గోన్నారు. ఈ జైహిందు, జైజవాన్. జైకిషాన్‌అనే నినాదాతో మారుమోగుతూ పండుగవాతావరణంలా రెండు కిలోమీటర్లవరకు సాగింది. జిల్లాలో ఇంతబారిగా జనసమీకణ చేసి ఘనంగా ఈ వేడకలను జరపడంలో కీలభూమిక పోషించిన జిల్లా ఎస్‌పి శరత్‌చంద్ర పవార్‌ను అందరూ అబినందించారు . ఈ ఫ్రీడం 2కె రన్‌లో ఎస్‌పి జాతీయజెండాతో ఈ ఫ్రీడం 2కె రన్‌లో ముందుబాగంలోనే ఉన్నారు.



## బల్దియా ప్రాంగణంలో అకోక స్థూపం ఏర్పాటు

**వరంగల్, ఆగష్టు 11, ప్రభాతవార్త**
భారత స్వాతంత్ర్య వజ్రోత్స వాలను పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ కార్యాలయ ఆవరణంలో అశోక స్థూపం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి, జీ డబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్యాలు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ ముందు భాగంలో గల ఖాళీ స్థలంలో అశోక స్థూపం ఏర్పాటు, మొక్కలతో భారతదేశ పటం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి సమర్థవంతంగా చేయుటకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ 75 వసంతాల భారత దేశ స్వాతంత్ర్య వజ్రోత్స వాల గుర్తింపుగా అశోక స్థూపం భారతదేశ పటం ఏర్పాటు చేస్తున్నట్లు, ఆయా పనులు వేగవంతంగా పూర్తి చేసి ఈ నెల 21న ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్‌ఈ ప్రవీణ్ చంద్ర, డీఈ రవికుమార్, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రీడమ్ రన్

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త**
ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ఘనంగా నిర్వహించారు. గురువారం స్వతంత్ర భారత వజ్రోత్స వాల్లో భాగంగా మండల కేంద్రం ముల్కనూర్ ఆదర్శ పాఠశాల వరకు ఫ్రీడం రన్ నిర్వహించారు. వంగర పోలీస్టేషన్ ఎస్సై మౌనిక రెడ్డి స్టేషన్ల పరిధిలో విద్యార్థులను యువకులను పాత్రికేయ మిత్రులతో ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది ఫ్రీడం రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముల్క నూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య భీమదేవరపల్లి సర్పంచ్ స్వాతి నాగరాజు వంగర సర్పంచ్ ఆలూరి రజిత గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ కె. శశాంక



**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్ :**
సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో మహిళల భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాలపై జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఏర్పాటుచేసిన సైబర్ కాంగ్రెస్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 50 పాఠశాలల నుండి జిల్లాలో గత 9 నెలలుగా పోలీస్ శాఖ ఉమెన్ సేఫ్టీ రాష్ట్రస్థాయి నుండి సమన్వయంతో ప్రతి ఒక్కరు కూడా విద్యార్థి దశ నుండి ఈ సైబర్ క్రైమ్ మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సారి మోసపోయే పరిస్థితులలో ఉండకూడదని, విద్యార్థులకు నేర్పించే సందర్భంలో తల్లిదండ్రులలో, కుటుంబ సభ్యులలో ఖచ్చితంగా మార్పు వస్తుందని, అందుకే ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్, డిఎస్పీలు సదయ్య, రఘు, అబ్దుల్ హై, విజయ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర

### రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడదు

### రూ.2 లక్షల రుణమాఫీ ఏమైనట్టు ?

### కాంగ్రెస్‌తోనే ప్రజల కష్టాలు తీరుతాయి

### క్విట్ ఇండియా స్ఫూర్తితో సీతక్క మహా పాదయాత్ర



**ములుగు, ఆగస్టు 12, ప్రభాతవార్త :**
త్యాగాల చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడ్డ చరిత్ర లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు క్విట్ ఇండియా స్పూర్తితో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సీతక్క మహా పాదయాత్ర గురువారం నాటికి వెంకటాపూర్, జవహర్ నగర్, లింగాపూర్ మీదుగా మచ్చాపూర్ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనిమిది ఏళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువులు, జిఎస్టీ పెంచి ప్రజలను నానా ఇబ్బంది పెడుతుందని ఆమె ఆరోపించారు. సిఎం కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని, ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్శిటీ, మెడికల్ కాలేజి పనులు ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు. పోడు పట్టాలివ్వాలని, కేజి టూ పీజి వరకు ఇచిత విద్య నందించాలని, పంట రుణ మాఫీ ఏక కాలంలో చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి రవళి రెడ్డి, టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, జడ్పీటీసీ నామ కరంచంద్ గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్ పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ఎమ్మెల్యే సీతక్క...

వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ములుగు ఎమ్మెల్యే సీతక్క విద్యార్థులతో మాట్లాడారు. తను జీవిత గమనాన్ని విద్యార్థులకు తెలియజేసి వారిలో స్ఫూర్తిని నింపారు. విద్యార్తులందరికి బిస్కెట్ పాకెట్స్, చాక్లెట్స్ అందించి వారిని మంచిగా చదువుకోవాలని కోరారు.

## సామాజిక ఆస్పత్రిని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

**జఫర్‌గడ్, ఆగస్టు11, ప్రభాతవార్త:**



జఫర్‌గడ్ మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని జనగామ డీఎం అండ్ హెచ్‌వో ఎ.మహేందర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గదులను రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా వైద్యసిబ్బందితో మాట్లాడుతూ భారత స్వతంత్ర వజ్రోత్స వాలు జరుగుతున్న సందర్భంగా ఈనెల 17న ఘన్‌పూర్ డివిజన్‌లో జరిగే రక్తదాన శిబిరాన్ని మండలంనుంచి కనీసం 70మందిని రక్తదానం చేసే వారిని గుర్తించి పంపించాలని అన్నారు. అదేవిధంగా 19న ఆస్పత్రికి వచ్చే రోగులకు పండ్లు, స్వీట్‌లను పంపిణీ చేయాలని తెలిపారు. డాక్టర్ సుగుణాకర్‌రాజు మాట్లాడుతూ ఇప్పటి నుంచి సామాజిక ఆరోగ్యకేంద్రంలో అడ్మిట్ అయ్యే ప్రతీ రోగికి భోజనం పెట్టడంజరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టర్ సుధీర్, డాక్టర్ భాస్కర్, వైద్యాధికారి డాక్టర్ రాజు పాల్గొన్నారు.

## గాంధీ చలనచిత్రాన్ని వీక్షించిన డీఈవో

*నెక్కొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త*



విద్యార్థులతో కలిసి గాంధీ చలన చిత్రాన్ని డీఈవో వాసంతి గురువారం వీక్షించారు. నెక్కొండ మండలంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ దిసప్తాహ ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్, ఇతర గ్రామాల పాఠశాలల విద్యార్థులతో కలిసి నెక్కొండలోని సూర్య కళామందిర్‌లో గాంధీ చిత్రాన్ని వీక్షించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యంలో ఎందరో మహానుబావులు త్యాగఫలం అని గాంధీ భారత దేశ ఉద్యమ ప్రస్థానాన్ని అహింసా వాదంతో ముందుకు నడిపిన తీరు వారి సేవలను భారత బావి పౌరులైన విద్యార్థుల ప్రతి ఒక్కరికి తెలియవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి, వాసంతి, మండల నోడల్ ఆఫీసర్, సుజన్‌తేజ, డీసీసీబీ సెక్రటరి జీ.కృష్ణమూర్తి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సీఆర్‌పిలు శ్రీనివాసచారి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.